సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 1 డిసెంబర్ 2023 : పేజీలు 11


# కనకదాస కీర్తనలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

-కలెక్టరేట్లో కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి, కలెక్టర్ గిరీష పిఎస్




**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** కనకదాస కీర్తనలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి, కలెక్టర్ గిరీష పిఎస్లు పేర్కొన్నారు. గురువారం కనకదాస జయంతి మహోత్సవం సందర్భంగా రాయచోటి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కనకదాస చిత్రపటానికి జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి, కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ మిగతా 2లో

# అన్నమయ్య జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితా సంతృప్తికరం

-జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మురళీధర్ రెడ్డి ఐఏఎస్

-ఈఆర్వోలు, ఏఈ ఆర్వోలు ఓటర్ల జాబితా పరిశీలకుల సూచనలు పాటించాలి

- కలెక్టర్ గిరీష పిఎస్




**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితా సంతృప్తికరమని అన్నమయ్య జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మురళీధర్ రెడ్డి ఐఏఎస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటిలోని కలెక్టరేట్ నందు ముసాయిదా ఓటర్ల జాబితా–2024 సంబంధించి అన్నమయ్య జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు మురళీధర్ రెడ్డి ఐఏఎస్, కలెక్టర్ గిరీష పిఎస్తో కలిసి ఈఆర్వోలు, ఏఈఆర్వోలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అన్నమయ్య జిల్లాలో చేపడుతున్న ముసాయిదా ఓటర్ల జాబితా–2024 గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకుడికి వివరించారు. అన్నమయ్య జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు, మండలాలు, 2024కు జనాభా అంచనా, తదితర అంశాలను వివరించారు. అన్నమయ్య జిల్లాలో 2024 కు అంచనా జనాభా 19,77,882 మంది ఉంటారని, జిల్లాలో నవంబర్ 29 నాటికి ఈపీ రేషియో 694 ఉందని, మిగతా 2లో





# ప్రభుత్వ లాంఛనాలతో పూలచద్దార్ సమర్పణ

-ప్రత్యేక ప్రార్థనలు, ఫాతెహా నిర్వహించిన దర్గా పీఠాధిపతులు హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్

**కడప, మేజర్న్యూస్:** మత సామరస్యానికి ప్రతీకగా, మహిమాన్విత సూఫీగా వెలుగొందుతున్న అమీన్ పీర్ దర్గా ను సందర్శించడంతో తన జన్మ చరితార్థం అయ్యిందని, ఇది అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడప అమీన్ పీర్ (పెద్ద దర్గా) దర్గాను సందర్శించి.. ప్రభుత్వ లాంఛనాలతో పూల చద్దార్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి ఆది మూల సురేష్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీనాథ్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర పాలక కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ "మత సామరస్యానికి ప్రతీక అయిన కడప అమీన్ పీర్ దర్గాను సందర్శించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆనంద పరవశులయ్యారు. ఈదర్గా ఖ్యాతీ, మిగతా 2లో

# రైల్వేశాఖ ప్రాజెక్ట్ పనులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలి

-రాయచోటి ప్రాంత సమగ్రాభివృద్ధి కోసం

-రాష్ట్రప్రభుత్వం చెల్లించాల్సిన వాటా వెంటనే చెల్లించాలి

-రైలు మార్గాన్ని త్వరగా పూర్తి చేయాలి

-రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

**రాయచోటి, మేజర్ న్యూస్:** రాయచోటి ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు కొత్త రైలు మార్గాన్ని మంజూరు చేసిందని, కడప నుంచి పెల్లిమర్రి వరకు రైలు మార్గం పూర్తయిందని మాజీ రాజ్యసభ సభ్యులు, పిసిసి రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం ఇవ్వాల్సిన వాటాగా, ఇవ్వాల్సిన నిధులను ఇవ్వని కారణంగా పనులు నిలిచిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సిన నిధులు వెంటనే విడుదలచేసి ఈరైలుమార్గాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బంగళా సర్కిల్ వరకు పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు కత్వాల్ మహమ్మద్ రఫీక్, రాష్ట్ర కార్యదర్శి లీలా శ్రీనివాస్, జిల్లా అన్ని నియోజకవర్గాల కన్వీనర్లు రెడ్డి సాహెబ్,



సోమశేఖర్ రెడ్డి, రైల్వే కోడూరు బాధ్యురాలు గోసాల దేవి,జిల్లా మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా మీడియా చైర్మెన్ నరేష్, జిల్లా యస్.సి అధ్యక్షులు మంజునాథతోకలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కడప–రాయచోటి– మదనపల్లి–బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని మంజూరు చేసింది. దీని పొడవు మిగతా 2లో

# మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల కృషికి అభినందనలు : ఎమ్మెల్యే రాచమల్లు




**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణాభివృద్ధికి మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సమిష్టి కృషి అభినందనలు అని శాసనసభ్యులు రాచమ ల్లు శివప్రసాదరెడ్డి కొనియాడారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిమపల్లె లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ వందేళ్ళ మున్సిపల్ చరిత్రలో బెస్ట్ కౌన్సిల్గా పేరుపొందినందుకు తాను ఎమ్మెల్యేగా గౌరవ సభ్యునిగా గర్వపడుతున్నానని వివరించారు. మున్సిపల్ చైర్మన్ భీమునిమపల్లి లక్ష్మీదేవి కౌన్సిలర్లు అధికారులు సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి ఈపేరును సంపాదించుకున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. వందేళ్ల చరిత్రలో ఏ కౌన్సిల్ కానీ, ఏపార్టీ కానీ ఇలా ప్రజలకు మెరుగైన సేవలు అందించి పేరు తెచ్చుకోలేదని గుర్తుచేశారు. ఈ కౌన్సిల్ మాత్రం ఏకతాటిన మిగతా 2లో

## ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం

**కడప, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఒక్క రోజుపర్యటనలో భాగంగా గురువారం రోజు అమీర్ పీర్ దర్గా (పెద్ద దర్గా) దర్శనార్థం నంద్యాల నుండి బయలుదేరి 2.25 గంటలకు కడప విమానాశ్రయం కు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల నుండి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోపాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మాజీ టిటిడి చైర్మన్ ఎస్. వి సుబ్బారెడ్డి హెలికాప్టర్ లో వచ్చారు. కడప విమానాశ్రయంలో జిల్లా ఇంచార్జీ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పి చైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి, నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ వైస్ ఛైర్మన్ జకీయా ఖానం, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బారెడ్డి, సి. రామచంద్రయ్య, అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం అమీర్ పీర్ దర్గా (పెద్ద దర్గా) దర్శనార్థం 2.34 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

## మైసూరావారి పల్లెలో వైఏపి నీడ్ జగన్ కార్యక్రమం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు గురువారం మైసూర్ వారి పల్లె సచివాలయ లో వై ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర పాల్గొన్నారు. అనంతరం డిబిటీ నాన్ డిబిటీ ద్వారా అక్షరాల13 కోట్ల 25 లక్షల 366 రూపాయల మంజూరు అయినందున నేమ్ బోర్డు ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి , ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా చేకూరిన లబ్ధి, గత ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు ప్రజలకు మేలును వివరిస్తూ, ఈ కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలన్న, పేద బడుగు బలహీన వర్గాలక మేలు జరగాలన్న మరల మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అన్నారు. అనంతరం వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసి గ్రామస్తులతో మాటమంతి జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మనీ ఈఓపిఆర్డీ నాగార్జున, పంచాయతీ సెక్రెటరీ మహేష్ పార్థసారథి వార్డ్ మెంబర్ రూపేష్ సచివాలయ సిబ్బంది సచివాలయం కన్వీనర్లు గృహసారథులు వార్డ్ మెంబర్లు వాలంటీర్లు వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనివ్వాలి

**- జాతీయ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనాభా దమాషా ప్రకారం బిసి లకు అన్నిరంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.గురువారం ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బిసి జనగణనను రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ఇందుకుగాను ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు.బిసి జన గణన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడాన్ని స్వాగతిస్తామని తెలిపారు.బిసి కుల జనగణనతోనే వారి అభివృద్ధి ముడిపడి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో సాను కులంగా స్పందించి,బిసి జనగణన చేస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కేంద్రంలో బిసి ప్రధాన మంత్రి వున్నారని బిసి సమగ్ర అభివృద్ధి గురించి,బిసి గణంకాలు నిగ్గుతేల్చడంపైన సానుకూలంగా స్పందించాలని కోరారు.అంతే కాకుండా బిసిలపైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.కులాల వారీగా బిసి జనాభా ఎంత శాతం వున్నారో గణాంకాలు తేలితే అప్పుడే వారి సామాజిక ఆర్థిక జీవన స్థితిగతులు అవగతమవుతుందని వెల్లడించారు.బిసి జనగణనతోనే వారి భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు.

## జనవరిలో పనులు పూర్తి చేసి బస్సులు బస్టాండ్‌కు మళ్లిస్తాం

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** జనవరి లోపు పనులు పూర్తిచేసి బస్సులను బస్టాండ్ కు మళ్లిస్తామని రాయచోటి ఆర్టీసీ డిపో మేనేజర్ ధనంజయ పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి లోని ఆర్టీసీ బస్టాండ్ ను నలభై ఒక్క లక్ష రూపాయలతో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలావస్థలో ఉన్న లక్కిరెడ్డిపల్లి ఆర్టీసీ బస్టాండ్ కు ప్లాట్ ఫామ్, ప్రహరీ గోడ, మరుగుదొడ్లు తదితర అవసరమైన పనులు చేపట్టి సంక్రాంతి పండుగకు ఆర్టీసీ బస్సులను బస్టాండ్ కు మళ్లిస్తామని తెలిపారు.20 సంవత్సరములుగా అసంపూర్తిగా ఉన్న బస్టాండ్ పనులు వేగవంతం చేసి ప్రయాణికులకు అన్ని వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. లక్కిరెడ్డిపల్లి మూడు రోడ్ల కూడలిలో ప్రయాణికులు బస్సుల కోసం నిలబడకుండా బస్టాండ్ లో ఉండేటట్లు అన్ని వసతులు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ మునిరాజు పాల్గొన్నారు.

## పరిపాలనా కారణాలవల్ల వల్ల మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్ నిలుపుదల

**- జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప,మేజర్‌న్యూస్:** నోటిఫికేషన్ నెం.01/2023, తేదీ: 30.11.2023 మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, కడప, కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఆరోగ్య సంస్థల్లో కొన్ని పోస్టుల నియామకం కోసం జారీచేయబడిన..RC No.7963/DME/కంబైన్డ్ నోటిఫికేషన్/GMC/KDP/2023, తేదీ : 28.11.2023.దినపత్రికలలో 30.11.2023న ప్రచురితమైన నోటిఫికేషన్‌ను పరిపాలనా కారణాల వల్ల తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు కలెక్టర్ వి.విజయ్ రామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాజా నోటిఫికేషన్ ను త్వరలో విడుదల చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## అన్నమయ్య జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితా సంతృప్తికరం

**(మొదటి పేజీ తరువాయి)** స్త్రీ పురుష నిష్పత్తి 1032గా ఉందని తెలిపారు. జిల్లాలో 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు 1607 పోలింగ్ స్టేషన్స్ ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు కేటాయించిన ఈఆర్ఓల విధివిధానాలను వివరించారు. జిల్లాలో 1297 మంది విధి నిర్వహణలో ఉన్న ఓటర్ల జాబితా గురించి వివరించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో కొత్తగా చేరిన ఓటర్ల జాబితా మరియు తొలగించిన ఓటర్ల జాబితా గురించి వివరిస్తూ జిల్లాలో కొత్తగాచేరిన ఓటర్లు 62128 అని, తొలగించిన ఓటర్లు 58008 అని తెలిపారు. జిల్లాలో పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాను పరిశీలించినట్లుగా కలెక్టర్ ఆయనకు వివరించారు. నవంబర్ 4 మరియు 5 తారీకులలో జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాల లో వచ్చిన అభ్యంతరాలను గురించి వివరిస్తూ... తంబళ్లపల్లి నియోజకవర్గం లో ఒక పోలింగ్ బూత్ లెవెల్ అధికారిని సస్పెండ్ చేసినట్టుగా తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ మాట్లాడుతూ. ఈఆర్‌వోలు, ఏ ఈ ఆర్‌వోలు ఓటర్ల జాబితా పరిశీలకుల సూచనలను దృష్టిలో పెట్టుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఇందులో ఏమైనా లోపాలు ఉంటే సహించేది లేదని, కఠిన చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీవోలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, ఎస్డిసి శ్రీలేఖ, వివిధ మండలాల తాసిల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదాస కీర్తనలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**ఫర్మన్ అహ్మద్ ఖాన్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి, కలెక్టర్ గిరీష పిఎస్‌లు మాట్లాడుతూ శ్రీ కనకదాస ఎన్నో కీర్తనలు రచించారని ఆయన కీర్తనలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఆయన రచించిన కీర్తనలు ఇప్పటికీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని పాటిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో పూలచద్దార్ సమర్పణ

**(మొదటి పేజీ తరువాయి)** మహిమలు.. ప్రపంచ వ్యాప్తంగా పరిమళిస్తున్నాయంటే.. కులమత తేడాలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా భాగస్వామ్యం కావడమే ప్రధాన కారణం అన్నారు. తాను పుట్టిన సొంత జిల్లాలో.. ఇలాంటి మహత్తరమైన, మహిమాన్వితమైన దర్గా ఉండడం అదృష్టంగా భవిస్తున్నామన్నారు. అంతకు మించి ఆమీన్ పీర్ దర్గాను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధారిస్తున్న జిల్లా ప్రజలు ఎంతో అదృష్టవంతులన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో.. అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందివ్వగలు గుతున్నామన్నారు. మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుండి రోడ్డు మార్గాన అమీన్ పీర్ దర్గా ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దర్గా ప్రతినిధులు దర్గా సంప్రదాయ లాంఛనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పెద్ద దర్గా ప్రధాన మందిరంలోకి ముఖ్యమంత్రిని సాదరంగా పీఠాధిపతి హరిఫుల్లా హుస్సేని,దర్గా కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం దర్గా పీఠాధిపతుల వారిచే "సూఫీ సర్మాస్త్ సానీ షిలాక్" సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రికి తలపాగా (పేటా) అలంకరణ చేసి, మెడలో షేలా (కండువా), ఇలాచి (దండ) దరింపజేయడం జరిగింది. తర్వాత పీఠాధిపతులతో కలిసి ముఖ్యమంత్రి అమీన్ పీర్ దర్గా గుమ్మం ముందుకు చేరుకుని.. అక్కడి నారికేళీ రాతిపై కొబ్బరికాయ కొట్టి సా్వ వి ౦ ఎా రి క౹ సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆధ్వర్యంలో అమీన్ పీర్ దర్గా ప్రాంగణం అంతా.. గట్టి పోలీసు భద్రతా ఏర్పాట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. బద్వేల్ ఆర్డీవో వెంకట రమణ,డీఎస్పీ షరీఫ్,దర్గా మేనేజర్ ఎస్ఎండీ అలీఖాన్, ముజావర్ అమీర్, దర్గా కో ఆర్డినేటర్ కుతుబుద్దీన్, హజ్ హౌస్ చైర్మన్ గౌసుల్లాజం,ఉర్దూ అకాడెమీ ఛైర్మెన్ నదీమ్,వేర్ హౌస్ ఛైర్మెన్ కరీముల్లా , అహమ్మద్,స్టేట్ మైనారిటీ కమీషన్ మెంబర్ హిదియతుల్లా, నాయకులు అహమ్మద్ భాష,షేక్ ఉమేర్,సయ్యద్ జైద్, డా.సోహేల్,అఫ్జల్ ఖాన్,స్థానిక,రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వేశాఖ ప్రాజెక్ట్ పనులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)** 255.40 కిలోమీటర్లు ఇందులో 205 కిలోమీటర్లు ఆంధ్ర ప్రదేశ్ లో మిగిలిన 50.40 కిలోమీటర్లు కర్ణాటక రాష్ట్రంలో ఉంది.నిధులలో 50% కేంద్ర ప్రభుత్వం 50% రాష్ట్రప్రభుత్వం భరించే షరతులతో మంజూరైనది. 2008-09 అంచనాల మేరకు ప్రాజెక్టు వ్యయం రూ.3038 కోట్లు 2010 సెప్టెంబర్ మాసంలో అప్పటి రైల్వే మంత్రి మునియప్ప శంకుస్థాపన చేశారని ఆయన గుర్తు చేశారు.నాలుగు దశల్లో ప్రాజెక్టు పని పూర్తి చేయాలి. మొదటి దశలో కడప నుండి పెండ్లి మర్రి వరకు, రెండో దశలో పెండ్లిమర్రి నుండి లక్కిరెడ్డిపల్లి- రాయచోటి- వాల్మీకిపురం- వాయల్పాడు- మదనపల్లి వరకు,మదనపల్లి నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు అయిన ముల్బాగల్ వరకు, నాలుగో దశలో ముల్బాగల్ నుండి కోలార్ వరకు నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా ప్రాజెక్టు రూపకల్పన జరిగింది ఆయన తెలిపారు.ఇందులో మొదటి దశ కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.80 కిలోమీటర్ల పని పూర్తయింది.రూ. 351 కోట్లు ఖర్చు చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ వాటాగా గత కాంగ్రెస్,తెలుగుదేశం ప్రభుత్వాలు 132. 39 కోట్లు చెల్లించాయని చెప్పారు. రాష్ట్రంలో 2019 మే లో వైఎస్ఆర్ పార్టీ అధికారం కు వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం వాటాగా ఇవ్వావలసిన నిధులు ఇవ్వని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపి వేసింది.ఈ నేపథ్యంలో పుండు మీద కారం చల్లినట్లు ఈ రైల్వే లైను అవసరం లేదు. దీనికి బదులు 72 కిలోమీటర్ల పొడవు గల ముద్దనూరు- పులివెందుల- ముదిగుబ్బ నూతన రైల్వే లైన్ ను మంజూరు చేయమని వైఎస్ఆర్ ప్రభుత్వం కేంద్రానికి 17-6-2021న లేఖ రాసినట్లు తెలిసిందని ఆయన చెప్పారు.ఇది ప్రగతి నిరోధక చర్య. మంజూరైన ప్రాజెక్టుతో పాటు కొత్త ప్రాజెక్టు మంజూరు చేయమని కోరాలిగాని, మంజూరై 351కోట్లు ఖర్చు చేసి 21.80 కిలోమీటర్లు పునరాలోచించి కడప రాయచోటి-మదనపల్లి-బెంగళూరు నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గానికి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వవలసిన నిధులకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది లేకుంటే రాయలసీమ ప్రజలు కోపాగ్నికి వైకాపా పార్టీ గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాసిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ క్యాంపులో ఉన్న కారణంగా జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్ కు పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్ భాష,కోనేశేటి ప్రతాప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యహియా భాష,రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, మాజీ పట్టణ అధ్యక్షుడు శర్వాణి ఫరూక్ ,రాయచోటి మండల అధ్యక్షులు రమణ,నూరుల్లా మదనపల్లి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి చలపతి,ఆదమ్ ఖాన్,సోషల్ మీడియా కన్వీనర్ మహ్మద్ రఫీ,రైల్వే కోడూరు మండల అధ్యక్షులు డాక్టర్ అహ్మద్ భాషా,రమేష్ రాయచోటి తాలూకా మహిళా ప్రెసిడెంట్ రమణమ్మ,మహబూబ్ జాన్, మాజీ కౌన్సిలర్ మీనాకుమారి,రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల కృషికి అభినందనలు : ఎమ్మెల్యే రాచమల్లు

**(మొదటి పేజీ తరువాయి)** అధికారులను సమన్వయ పరుచుకుంటూ పట్టణంలోని 41 వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించారని వివరించారు. ముఖ్యంగా పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. ఈ కౌన్సిట్ ఏర్పడిన తర్వాత పర్యవేక్షణలో పటంలో అన్ని వార్డుల్లో 5500 కుక్కలు ఉన్నాయని, వాటిని చంపకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయన్నారు. వాటి నుంచి మనుషులను రక్షించే బాధ్యత కూడా మున్సిపాలిటీ పైన ఉందన్నారు. ఈ కౌన్సిట్ ఏర్పడిన తర్వాత పర్యవేక్షణలో పటంలో అన్ని వార్డుల్లో 5500 కుక్కలు ఉన్నాయని, వాటిని చంపకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయన్నారు. వాటి నుంచి మనుషులను రక్షించే బాధ్యత కూడా మున్సిపాలిటీ పైన ఉందన్నారు. ఒక్కో కుక్కకు 1347 రూపాయల చొప్పున కాంట్రాక్టర్లకు అప్పగించామన్నారు. ఐదు రోజులపాటు వాటికి భోజనం ఏర్పాటుచేసి పట్టణ శివార్లలో కంపోస్ట్ యార్డ్లో ఉన్న షెడ్లలో వాటిని డాక్టర్ల పర్యవేక్షణలో సంరక్షిస్తారన్నారు. ఆపరేషన్ చేయడం వల్ల కుక్కల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. గతంలో టిడిపి నేతలు ఎప్పుడూ ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదు అన్నారు. వందేళ్ళ చరిత్రలో బెస్ట్ మున్సిపాలిగా కౌన్సిల్గా పేరుపొందిన ఈ కౌన్సిల్ తాను ప్రత్యేకంగా మళ్ళీ అభినందిస్తున్నానని వివరించారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులు, కోఆప్షన్ మెంబర్లు, పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు వేలం వేసిన ఆబ్కారీ అధికారులు



పీలేరు మేజర్ న్యూస్: గురువారం స్థానిక ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాయచోటి స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషన్ నందు సారాయి కేసులలో పట్టుబడిన మూడు ద్వి చక్ర వాహనాలను వేలం వేయగా ప్రభుత్వం ధర 9200 కాగా జీఎస్టీతో సహా ప్రభుత్వాన్ని 13452/- అనగా 4252/- రూపాయలు అధికముగా ఆదాయం వచ్చినది తదుపరి సారాయి కేసులలో సీజ్ చేయబడిన ఆరు కేసులలోని 77 లీటర్ల సారాయిని నశింప చేయడం అయినది అని వీటి విలువ సుమారు 7700/- ఈ కార్యక్రమంలో పీలేరు ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ లక్ష్మి నరసయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మలమడుగు నుండి అరుణాచలంకు బస్సు సౌకర్యం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు నుండి అరుణాచలం వరకు ప్రయాణికులకు ప్రజలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డిఎం ప్రవీణ్ తెలిపారు గురువారం ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం జమ్మలమడుగు నుండి అరుణాచలం (తిరువణ్ణామలై) వెళ్ళుటకు 03/12/23న ఉదయం 5.30 గంటలకు జమ్మలమడుగు నుండి బయలుదేరి కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ చూపించుకొని 03.12.23 రాత్రి 8.00 గంటలకు అరుణాచలం చేరును. మరలా 04.12.23 రోజు ఉదయం 7.00 గంటలకు అరుణాచలం నుండి బయలుదేరి 04.12.23 సాయంత్రం 6.00 గంటలకు జమ్మలమడుగు చేరును. బస్సు సర్వీసు నంబరు - 9876, ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యము కలదు. రాను పోను టికెట్ ధర జమ్మలమడుగు నుండి 1438/-, ప్రొద్దుటూరు నుండి 1342/-,మైదుకూరు నుండి 1280/-2. ప్రయాణికుల సౌకర్యార్థం జమ్మలమడుగు నుండి శ్రీశైలం వెళ్ళుటకు 04/12/23 వ తేదిన ఉదయం 6.00 గంటలకు జమ్మలమడుగు నుండి బయలుదేరి మధ్యాహ్నం 3.00 గంటలకు శ్రీశైలం చేరును. మరలా 05.12.23 రోజు ఉదయం 5.00 గంటలకు శ్రీశైలం నుండి బయలుదేరి 05.12.23 మధ్యాహ్నం 2.00 గంటలకు జమ్మలమడుగు చేరును.

## వరద ఆధ్వర్యంలో చేరిన ఆర్యవైశ్య ప్రముఖులు



ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్: స్థానిక పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు నారాయణ సత్యనారాయణ బుధవారం మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిని కలిసి వైకాపాను వీడి తెలుగుదేశంపార్టీలో చేరతానని తెలిపారు. ఈ విషయమై గురువారం స్థానిక సార్వకట్ల వీధిలో నివాసం ఉంటున్న సత్యనారాయణ స్వగృహానికి వెళ్లి వారికి, వారి అనుచరులు కోటా నరసింహ, ఓబులేసు, గుండా చంద్రశేఖర్, నటకాల సతీష్, జూటూరు జగన్ తదితరులకు తెలుగుదేశం పార్టీ కండువలు వేసిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరదరాజులరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మానిఫెస్టో, సర్వేల ప్రకారం టిడిపికి మద్దతు పెరుగుతుందని వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ ఎంపిపి గురివిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ ప్రజలకు అందుబాటులోకి : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: త్వరలో ప్రొద్దుటూరు కూరగాయల మార్కెట్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణ నడిబొడ్డున గల శివాలయం ఎదురుగా 53 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న అత్యాధునిక నూతన కూరగాయల మార్కెట్ నందు జరుగుతున్న పనులను గురువారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, రాజుపాలెం మండల అధ్యక్షుడు వెలవలి నారాయణరెడ్డి, రాజుపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు గుద్దేటి రాజారాం రెడ్డి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ఫస్ట్

**- మండల గృహ సారధుల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి**

**- యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి**

దువ్వూరు, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అమల్లో ఆంధ్రప్రదేశ్ మెదటి స్థానంలో ఉంది అని మండల సచివాలయాల గృహ సారధుల కన్వీనర్ ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి, ఉప కన్వీనర్ యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిన్న సింగన పల్లె సచివాలయంలో మండల వైకాపా నాయకులు, సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి పద్మనాభరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఎందుకు మళ్ళీ సియం కావాలనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసిపి నాయకులు ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, చంద్ర ఓబుల రెడ్డి లు మాట్లాడుతూ, దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, విద్య, వైద్యం, రైతులకు రైతు భరోసా అందిస్తూ, సబ్సిడీ కింద విత్తనాలు, ఎరువులు, పనిముట్లు అందిస్తున్నారు. ఉచిత వైద్యం కింద వెయ్యి రూపాయలు పైనా ఎన్ని లక్షలైనా అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి వైద్యం కల్పిస్తు న్నారు. అలాగే నాడు నేడు ద్వారా వేల పాఠశాలలను వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి, ప్రైవేటు పాఠశాలను తల తన్నేలా మౌళిక సదుపాయాలతో, విశాలమైన ఆట స్థలాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం భారత దేశంలో ఏదైనా వుందంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనన్నారు. గుండెలమీద చెయ్యి వేసుకుని ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు, నాయకులు చెప్పుకుని రాబోయే ఎన్నికల్లో ఓటు అడిగే దమ్ము ఒక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకే వుందని వైసిపి నాయకులు తెలిపారు. ఇంతకుముందు ఎన్నికల్లో ఆరు వందలకు పైగా హామీలు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చుకున్న. లక్షల కోట్లరూపాయలు ఆయన, నాయకులు కొల్లగొట్టిన టిడిపి పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు ఎన్నికల్లో ఎలా బుద్ది చెప్పారో అందరికీ తెలిసిందే.రాబోయే ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్య ధిక స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు. చంద్రబాబు నాయుడు, అతని దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారు తెలిపారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో చిన్న సింగన పల్లె సచివాలయ పరిధిలో పంచాయతీకి దాదాపు 30 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అనంతరం సంక్షేమపథకాలు లబ్దిదారుల బోర్డును, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్ నారుపల్లె వెంకటసుబ్బారెడ్డి, మండల పిఐపిఆర్డి శివప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్,గృహసారథులు, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మదనపల్లి లారీ అసోసియేషన్ పేరుతో

# రూ. 80 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు ఎమ్మెల్యే యత్నం

**-ఎడ్యుకేషన్ హబ్ ప్రాంతంలో లారీ అసోసియేషన్కి స్థలం ఇవ్వద్దని...**

**-హైకోర్టును ఆశ్రయించిన నాగరాజ రెడ్డి..**

**-ప్రభుత్వ స్థలంలో ఎలాంటి కట్టడాలు, అక్కడ ప్రవేశం వద్దని తీర్పు..**

**-హర్షం వ్యక్తం చేసిన వలసపల్లి పంచాయతీ ప్రజలు..**

**-విలేకరులకు తెలియజేసిన నాగరాజ రెడ్డి...**

మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :మదనపల్లి లారీ అసోసియేషన్ పేరుతో ఎమ్మెల్యే ఎం నవాజ్ భాష సుమారు రూ 80 కోట్లు పైగా విలువచేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వలసపల్లి పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు జీ. నాగరాజ రెడ్డి ఆరోపించారు. గురువారం ఈ ప్రభుత్వ భూమి కబ్జా గురించి నాగరాజ రెడ్డి విలేకరులకు తెలియజేశారు. మదనపల్లి రూరల్ మండలం, పుంగనూరు రోడ్డులోని వలసపల్లి నవోదయ పాఠశాల, కేంద్రీయ విశ్వవిద్యాలయం కు అతి సమీపంలోని సర్వేనెంబర్ 711,712లో 8 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమి ఉంది. ఇక్కడ కుంటస్థలం 25 లక్షలకు పైగా ధర పలుకుతుంది. మదనపల్లి పట్టణానికి అతి సమీపంలో ఈ స్థలం ఉండడంతో ఇక్కడ ఎకరా స్థలం రూ 10 కోట్లుకి పైగా విలువ చేస్తుంది. ఎడ్యుకేషన్ హబ్ గా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఈ ప్రభుత్వ స్థలానికి అతి సమీపంలో నవోదయ విద్యాలయం, కేంద్రీయ విద్యాలయం ఉండడంవల్ల నిత్యం విద్యార్థిని ,విద్యార్థులు వెళ్లి వస్తుంటారు. ఎప్పుడు విద్యార్థులతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటుంది. ఇలాంటి ప్రాంతంలో లారీ అసోసియేషన్ పేరుతో ఇక్కడ ఉన్న ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎమ్మెల్యే అప్పటి తాహశీల్దార్ సికే శ్రీనివాసులు పై ఒత్తిడి తెచ్చారు. ఈ భూమిని లారీ అసోసియేషన్ కి ఇచ్చేందుకు తాహశీల్దార్ శ్రీనివాసులు ముందుకు రాలేదు. అయినప్పటికీ ఎమ్మెల్యే అండదండలతో లారీ అసోసియేషన్ పేరుతో అక్కడ చిన్నపాటి భవనాన్ని నిర్మించి ఆ స్థలాన్ని చదును చేశారు. అప్పుడు నాగరాజ రెడ్డి జిల్లా కలెక్టర్ గిరిషకి విద్యా హబ్ గా గుర్తింపు పొందిన ఈ స్థలంలో లారీ అసోసియేషన్ కి స్థలం ఇవ్వకూడదని విన్నవించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ చేసి తనకు నివేదిక ఇవ్వాలని తాహశీల్దార్ శ్రీనివాసులకు సూచించారు. వెంటనే రెవెన్యూ అధికారులు విచారణ చేసి ఇక్కడ లారీ అసోసియేషన్ కి స్థలం ఇవ్వడం మంచిది కాదని ఈ స్థలంలో లారీ అసోసియేషన్ కి స్థలం ఇవ్వకూడదని జిల్లా కలెక్టర్ గిరిష కి రిపోర్ట్ ఇచ్చారు. ఆ స్థలంలో కట్టిన భవనాన్ని తొలగించాలని కలెక్టర్ సూచించారు. రెవిన్యూ అధికారులు జెసిబి ను తీసుకెళ్లి అక్కడ నిర్మించిన భవనాన్ని అప్పుడు తొలగించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే నవాజ్ భాష వెంటనే మదనపల్లి తాహశీల్దార్ గా పనిచేస్తున్న శ్రీనివాసులను బదిలీ చేయించారు. ఈయన స్థానంలో సుండుపల్లి తాహశీల్దార్ గా పనిచేస్తున్న మహమ్మద్ చాంద్ ను మదనపల్లి తాహశీల్దార్ గా నియమించారు. మళ్లీ లారీ అసోసియేషన్ కి రెండు ఎకరాలు కేటాయించాలని ఎమ్మెల్యే తాహశీల్దార్ మహమ్మద్ చాంద్ కు సూచించారు. వెంటనే ఆమె లారీ అసోసియేషన్ కు రెండు ఎకరాలు కేటాయిస్తూ అనుమతులు జారీ చేసింది. మిగిలిన ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయాలని ఎమ్మెల్యే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అసోసియేషన్ కి రెండు ఎకరాలు ఇచ్చి మిగిలిన ఆరు ఎకరాలు తన ఆధీనంలో ఉంచుకోవాలని ప్రయత్నం చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రెండు ఎకరాల స్థలంలో అసోసియేషన్ వారు భవనాన్ని నిర్మిస్తూ స్థలాన్ని చదును చేస్తున్నారు. అన్ని ఏర్పాట్లు చకచకా చేసుకుంటున్నందుతో ఇక్కడ లారీ అసోసియేషన్ కి స్థలం కేటాయించకూడదని నాగరాజ రెడ్డి 25 రోజుల కిందట హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు స్పందిస్తూ సర్వే నెంబర్ 711 స్థలంలో ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదని, లారీ అసోసియేషన్ కు చదును చేసిన స్థలాన్ని వదలాలని తీర్పు ఇచ్చినట్లు నాగరాజ రెడ్డి తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీతో ఆయన విలేకరులకు తెలియజేశారు. విద్యా హబ్ గా గుర్తింపు పొందిన ఈ భూమిని ప్రజా అవసరాలకే వినియోగించాలని నాగరాజ రెడ్డి తెలిపారు. బస్సు స్టాప్ ఉండడంతో సుమారు పది గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులతో పాటు నవోదయ పాఠశాలకి చెందిన విద్యార్థిని, విద్యార్థులు, ప్రయాణికులు ఇలాంటి ప్రదేశంలో లారీ డ్రైవర్లు, క్లీనర్లు నిత్యం వెలుతుంటే సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. లారీ అసోసియేషన్ కి గౌరవ అధ్యక్షుడిగా ఉన్న ఎమ్మెల్యే నవాజ్ భాష ఈ స్థలాన్ని ప్రజా అవసరాలకే వినియోగించాలని సూచించారు. లారీ అసోసియేషన్ పేరుతో కబ్జా చేయాలని అనుకోవడం మంచిది పద్ధతి కాదని తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా అనేక విద్యాలయాలు మంజూరు అయితే ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తే ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. హైకోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో వలసపల్లి గ్రామపంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు చెప్పారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
1 డిసెంబర్ 2023

## జగనన్న పాలనలో పేద ప్రజలకు న్యాయం...

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రంలో గురువారం జరిగిన వై నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ నీలూ మైనుద్దీన్, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, కో ఆప్షన్ మెంబర్ జమాల్ భాష ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి రాకతో మల్లయ్య కొండ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఏ గడపకు వెళ్లిన ప్రభుత్వ పథకాలు వెల్లి విరిసాయని ప్రజలు మరో మారు వైకాపా ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యేగా ద్వారకనాథ్ రెడ్డిని రెండింతల మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డు ను ప్రారంభించారు. ఎంపీడీవో సురేంద్రనాథ్ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్, కార్యదర్శి నరసింహులు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ కరీం, ప్రత్యేక ఆహ్వానితుడు చిన్న రెడ్డి, యువనేత శివారెడ్డి,వై.వి. రమణరెడ్డి, రామ్మూర్తి, సాదిక్ భాషా, మండలంలోని సర్పంచులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.3 కోట్లలతో ఆలయాన్ని నిర్మించిన జీవి శ్రీనాథ్ రెడ్డి

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పట్టణంలోని కోటపల్లి లో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ శాసనసభ్యుడు, మాజీ టీటీడీ పాలకవర్గ సభ్యుడు, జీవి శ్రీనాథ్ రెడ్డి తన సొంత నిధులతో సుమారు మూడు కోట్ల రూపాయలతో సువిశాలమైన ప్రాంతంలో శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని హిందూ సాంప్రదాయ బద్దంగా వాస్తుకు అనుకూలంగా నిర్మించారు. ఈ ఆలయ నిర్మాణం వల్ల వేలాది భక్తులు దర్శించుకుని పూజలు చేస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పీలేరు నియోజకవర్గంలో నిర్మించడంతో ఆర్థిక స్తోమత లేని వారు తిరుమలకు వెళ్లలేని వారు ఇక్కడ దర్శించుకుని తరిస్తున్నారు ప్రతినిత్యం వేలాదిమంది దైవదర్శనం చేసుకుంటున్నారు. ఆలయావరణంలోనే కళ్యాణ మండపాన్ని నిర్మించారు దీనితోపాటు భోజనశాలను కూడా ఏర్పాటు చేశామని, పేదవారు కళ్యాణాలు జరిపించుకొనుటకు అతి తక్కువ రుసుము తీసుకుంటున్నారు తిరుమలకు వెళ్లి ముడుపులు చెల్లించుకోలేని, వివాహాలు చేసుకోలేని పేదవారు ఇక్కడ ముడుపులు చెల్లించుకుంటూ వివాహాలు జరిపించుకొనుచున్నారు పీలేరు నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా ఆలయాన్ని జీవి శ్రీనాథ్ రెడ్డి నిర్మించి తన ఉదారతను దైవభక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా జీవి శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తనకు దేవుడు ఇచ్చిన దానిలో ఉడత భక్తిగా ఆలయాన్ని నిర్మించానని ఆలయం నిర్మాణం భక్తుల సందడి తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తన జన్మ ధన్యమైందని ఆయన తెలిపారు.



## ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే చింతల

**పీలేరు మేజర్ న్యూస్:** మూడు నెలల తర్వాత ఎన్నికలు రానున్నాయి ప్రతి ఒక్కరూ యుద్ధంలో సైనికుల పనిచేయాలని నాలుగున్నర సంవత్సరాలుగా వైసీపీకు మీరు అండగా ఉన్నారని మీ ఉత్సాహాన్ని ఇలాగే ఈ మూడు నెలలు సాగించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణంలో మండల స్థాయి నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో చింతల మాట్లాడుతూ మండలంలో ఓటు ఉన్నవారు బయట ప్రాంతాలలో ఉద్యోగాలు వ్యాపారాలు చేసుకొనుచున్నారని అలాంటివారిని మనం గుర్తించి వారి సహకారాన్ని కోరాలని ఎన్నికల సమయంలో వారు ఇక్కడికి వచ్చి ఓటు వేసే చూడాలని డిసెంబర్ 15వ తేదీ వరకు ఓటర్లు నమోదు కార్యక్రమం ఉంటుందని నాయకులైన మీరు వీధి వీధి తిరిగి సర్వే చేసి ఓటు లేని వారిని గుర్తించి వారిని ఓటర్లుగా ఫారం నెంబర్ సిక్స్ లో నమోదు చేయించాలని తెలిపారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరూ లక్ష రూపాయల నుండి పది లక్షల వరకు లబ్ధి పొందిన వారు ఉన్నారు అని ఇంత పెద్ద ఎత్తున సహాయం చేసిన నాయకుడు దేశంలో ఏ రాష్ట్రంలో లేరని ఈ నియోజకవర్గ ప్రజలకు రాత్రింబవళ్లు తిరిగి వారికి కావలసిన నా వంతు ప్రభుత్వ సహాయం చేశానని ప్రతి వీధిలో తనకు ఆదరించిన వారేనని ఇంతవరకు ఎవరు సమస్యలతో నిలదీసిన వారు ఎవరూ లేరని సుమారు 23 కోట్ల రూపాయలతో వంద పడకల ప్రభుత్వాసుపత్రిని నిర్మించాలని ఈ నిర్మాణం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈ ఆసుపత్రిని డిసెంబర్ నెల ఆఖరులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని, పీలేరు నియోజకవర్గంలో నుంచి పేషెంట్లు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరము లేదని ఆయన తెలిపారు. అంతకు మునుపు తొలి సమావేశం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ చంద్రగిరి ఎల్లయ్య మాట్లాడుతూ తాను బాధ్యత చేపట్టినప్పటి నుండి అనతి కాలంలోనే ఆదాయాన్ని రెట్టింపు చేశానని ఎల్లయ్య తెలిపారు ఈ సమావేశంలో జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ , ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, మండల పార్టీ అధ్యక్షుడు దండు జగన్మోహన్ రెడ్డి మాజీ సర్పంచులు హబీబ్ భాషా, హుమాయున్, జావీద్, వార్డు మెంబర్ హబీబ్, ఇన్చార్జివో ప్రసాద్ రెడ్డి, సెయింట్ ఇన్స్పెక్టర్ రవికుమార్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.




## యంత్రాలతో సిరిబండి నడిపే పద్ధతి దేశంలోనే లేదు

**పులివెందుల మేజర్ న్యూస్:**దేశంలో ఏ పుణ్య క్షేత్రంలో కూడా శిరి బండిని యంత్రాలతో నడిపే సాంప్రదాయం లేదని, కలెక్టర్ ఎక్కడా లేని సంప్రదాయాలను పులివెందులలో తీసుకువచ్చి హిందువుల మనోభావాలను దెబ్బతీయొద్దని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు.పులివెందులలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద పాత కాంప్లెక్స్ కు బదులు నూతన కాంప్లెక్స్ కడుతున్నప్పటినుంచి సిరి బండి వెళ్లే మార్గం వివాదాస్పదంగా మారింది అని దీని విషయం పలు సార్లు పిర్యాదు చేశామని కానీ ఈ రోజు కలెక్టర్ గారు విచ్చేసి ట్రైల్ రన్ నిర్వహించారు అని పులివెందులలో శ్రీ అంకాలమ్మ దేవత సిరి బండి వెళ్లే రహదారి ఎత్తు పెంచడంతో మంగళవారం సిరి బండినీ ట్రైల్ రన్ నిర్వహించే సమయంలో ఆ బండి కిందికి దిగేటప్పుడు ఇబ్బంది పడడం జరిగిందని అయితే అక్కడికి చేరుకున్న కలెక్టర్ సిరిబండి వెనక వైపు ట్రాక్టర్తో లాగుతూ బండిని ముందుకు నడిపించాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు సూచించడంతో హిందువుల మనోభావాలతో ఆటలు వద్దనిఆయనధ్వజమెత్తారు. పులివెందుల పట్టణంలో అనాదిగా ఉన్నటువంటి అంకాలమ్మ దేవత సిరి బండి తిరిగే రస్తాను ఎత్తుగా పెంచడం తగదని పలుమార్లు జిల్లా ఎంపీ,అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. వాటిని పట్టించుకోకుండా స్థానిక నాయకులు అధికారులు రోడ్డును విపరీతమైన ఎత్తుకు పెంచడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో పులివెందులకు వచ్చిన జిల్లా కలెక్టర్ అంకాలమ్మ దేవత సిరి బండి ట్రయల్ రన్ పరిశీలించారనీ, బండి ఎక్కేటప్పుడు దిగేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఉండడంతో వీటిని గమనించిన కలెక్టర్ సిరి బండిని ట్రాక్టర్ తో నడిపించండి అని సూచించడం హిందువుల మనోభావాలకు తీవ్ర విఘాతమేనని శశిభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. పూరి జగన్నాథ ఆలయం లో,తిరుమల, శ్రీశైలం ఇంకా పలుచోట్ల రథోత్సవాలను సాంప్రదాయ బద్ధంగా భక్తులు లాగుతారని అందుకు విరుద్ధంగా ట్రాక్టర్ తో వాటిని నడపాలని కలెక్టర్ సూచించడం తీవ్రమైన ఆక్షేపమని ఆయన పేర్కొన్నారు. ఈ రహదారిని మళ్లీ యథాతకంగా నిర్మించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయంలో గతంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ అధికారులు కొంతమంది చోటా నాయకులు ఆయన హామీనే తుంగలోకి తొక్కి ఈ రోడ్డును చాలా ఎత్తు పెంచడం జరిగిందన్నారు. సాంప్రదాయాలకు అనుగుణంగా రోడ్డును మూసివేసేందుకు ప్రయత్నించారని తాము ప్రజలతో కలిసి పోరాటం చేయడం వల్ల ఈ మేరకైనా ర్యాంపు రోడ్డును వేశారన్నారు. ఇప్పుడు ఈ రోడ్డుపై సిరి బండి వెళ్లడం చాలా కష్టంగా మారడంతో కలెక్టర్ గారు ట్రాక్టర్తో నడిపించాలని సూచించడం హిందువుల మనోభావాలకు తూట్లుపోడవడమేనన్నారు. ఇప్పటికైనా పులివెందుల ప్రాంత ఎమ్మెల్యే రాష్ట్ర సీఎం అయిన వైఎస్ జగన్ కలగజేసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజల మనోభావాలను గుర్తెరిగి రోడ్డును మళ్లీ పునర్ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.



## వైకాపాను ఇంటికి సాగనంపేందుకు రజకులు సిద్ధం కావాలి

**- టిడిపి రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుసాల రామకృష్ణ**

**- వైకాపా పాలనలో రజకులకు అన్యాయం : దొమ్మలపాటి రమేష్**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీకి పట్టిన మురికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని,రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గుడ్డలు ఉతికినట్లు రాష్ట్రం నుంచి ప్రారదోలాలని తెలుగుదేశం పార్టీ రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుసాల రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అన్నమయ్య సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రజక సాధికార కమిటి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ మరియు బీసీలకు భరోసా బాట కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి రజక నాయకులు ముదిమడుగు రామ్మూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మదనపల్లి నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్,రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుసాల రామకృష్ణ,మదనపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య,బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కొండపల్లి రవి,రజక సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు శంకర,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసిధర్ నాయుడు,బిసి సెల్ పార్లమెంట్ అధ్యక్షులు జ్ఞానమూర్తి,ఉపాధ్యక్షులు రామాంజులు,రాజంపేట పార్లమెంట్ మహిళా కార్యదర్శి విజయమ్మ, మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంలో రజకులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.దోబీఘాట్లు కబ్జాలకు గురికావడంతోపాటు అమ్మాయిలపై అత్యాచారాలు,అక్రమ కేసులు అధికం కావడంతో అభివృద్ధి కుంటుబడి అభద్రతతో



ఉన్నారన్నారు.రజకులంతా రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని ముకుమ్మడిగా బలపరిచి గెలిపించాలని కోరారు.రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపు సాల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రజకులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు,ఆదరణ పథకం అమలు సాధ్యమవుతుందన్నారు. అనంతరం ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ నియోజక వర్గంలో రజకులు ధైర్యంగా తిరుగుతున్నారంటే అది దమ్మున్న దోమలపాటి రమేష్ నాయకత్వంలోనే సాధ్యమైందన్నారు. తెలుగుదేశం పార్టీ మాత్రమే రజకుల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు.విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో రజకులను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేశారని ఇందుకు ఆదరణ పథకమే ఆదర్శమన్నారు.అనంతరం రాష్ట్ర రజక సాధికార కమిటీ కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకల రెడ్డి శేఖర్,మణిగే భాస్కర్ నాయుడు,టిడిపి బిసి సెల్ ప్రతినిధులు,రజకులు పాల్గొన్నారు.

## అమగంపల్లి దళితవాడలో తీరని కరెంటు కష్టాలు

**కాశినాయన, మేజర్ న్యూస్:** కాశినాయన మండలం అమగంపల్లి అన్నిరకాల కులాలకు చెందిన వారు నివాసంఉంటూ,ఒకరితో ఒకరు ఐక్యంగా ఉంటూకుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసిఉంటున్నారు. వారికి లేని బేధాలు విద్యుత్ అధికా రులు మాత్రం విద్యుత్ సరఫరా లో బేధాలు చూపుతున్నారు.గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉంది.గ్రామం చుట్టు ఉన్న అన్ని కాలనీలు24గంట లు విద్యుత్ ఇస్తూ కేవలం మాదిగ వాడకు మాత్రం రాత్రి 9గంటలుదాటి తే కరెంటు మెరుపుతీగలా గబ్బున ఆరిపోతుంది.దీంతో ముసలివాళ్ళు, పిల్లలు ఉక్కపోతతో, దోమల స్వైర విహారం చేస్తుంటే అల్లాడిపోతున్నారు.అక్కడి దళితులు. కడపజిల్లా కాశినాయన మండలం లోనిఅమగంపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ఉన్నప్ప టికీ ఎప్పుడు కరెంటు పోతుందో వస్తుందో తెలియని పరిస్థితి.సబ్ స్టేషన్ ఉన్న గ్రామాల్లో 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి.వీటిని తుంగలో తొక్కిన విద్యుత్ అధికారు లు ప్రధాన రహదారిపై, అగ్రకులాల ఇళ్లల్లో ,మాలవాడలో విద్యుత్ నిరం తరం సరఫరా అవుతుంది. కేవలం మాదిగవాడకు మాత్రం సరఫరా ఉండదు.ప్రధాన రహదారిలో పక్కపక్కనే ఉన్న స్తంభాలలో ఒక స్తంభం లైన్లకు విద్యుత్ ఉంటుంది. మరొక స్తంభంలైన్కు విద్యుత్సరఫరా ఉండదు. అదే మాదిగవాడకు వచ్చేలైన్. ఈవిషయాన్ని విద్యుత్ అధికారులకు రాత పూర్వకంగా అక్కడి ప్రజలుఇచ్చిన వారు సరఫరాచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.మీ లైన్ పందులకు వేస్తుండటంతో సరఫరా ఆగిపోతుందని ఒక సాకు చెబుతున్నారు. ప్రతి రోజు లైన్ కు పందులు తగులుతున్నాయా అని ప్రశ్నిస్తే జవాబు ఉండదు. మా కాలనీపై కక్ష్యసాధింపు ఏమిటని,ప్రక్కనఉన్న ఇంటికికరెంటు ఉంటే, మాఇంటిలో మబ్బు ఉండటం లోఆంతర్యం ఏమిటనిఅక్కడిప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక ఊరిలో ఇంత వ్యత్యాసం ఏమిటని వారుప్రశ్నించా రు.తక్షణమే గ్రామం అంతాఒకవిధంగా విద్యుత్సరఫరా చేయాలని లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపట్టా ల్సి వస్తోందని వారు హెచ్చరించారు.



# దివ్యాంగులకు అండగా వైయస్ జగన్ ప్రభుత్వం

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి - 1143 మంది దివ్యాంగులకు పరికరాలు పంపిణీ - ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీఅవినాష్‌రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోదివ్యాంగులకు అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని పి.ఆర్ హైస్కూల్ ప్రాంగణం నందు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, డిసేబుల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహకారంతో జమ్మలమడుగు నియోజకవర్గంలోని 1143 మంది దివ్యాంగులకు పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలోని 9000 మంది దివ్యాంగులకు 05 కోట్ల 85 లక్షల రూపాయల విలువగల పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫారసు చేసిన వారికే సంక్షేమ పథకాలు అందేవి అని అన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులకు మూడుపులు ఇస్తే కానీ సంక్షేమ పథకాలు పొందలేని పరిస్థితి అని తెలిపారు. కానీ మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతినెల 1వ తేదీన వాలెంటైర్లు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి గతంలో దివ్యాంగుల కోసం చిత్తశుద్ధితో పని చేయకపోవడం వలన దివ్యాంగులు అనేక ఇబ్బందులకు పడ్డారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలోని ఆర్టిఫిషియల్ కార్పొరేషన్ ఒకటి ఉందన్న సంగతి గత పాలకులు విస్మరించడం వలన దివ్యాంగులకు ప్రయోజనం చేకూరాలేదన్నారు.ముఖ్యమంత్రివైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి దివ్యాంగుల సంక్షేమానికి తోడ్పడాలన్న చిత్తశుద్ధితో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అనంతరంఎంపీఅవినాష్ రెడ్డి మాట్లా డుతూ కడప పార్లమెంటు పరిధిలో దాదాపు తొమ్మిది వేల మంది దివ్యాంగులకు ఇంత పెద్ద ఎత్తున పరికరాలను పంపిణీ చేయడం సంతో షంగా ఉందన్నారు. దివ్యాంగుల పట్ల మాన వత్వంతో పనిచేయడం ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఈ ఘనత దక్కుతుందన్నారు. దివ్యాంగులకు మన రాష్ట్రంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రంగా గుర్తింపు ఉందన్నారు. మరి ఏ రాష్ట్రంలో దివ్యాంగులకు ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. గతంలో 2000 మంది దివ్యాంగులకు త్రీ వీలర్స్ స్కూటీ లను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. అలాగే డిసెంబర్ మాసంలో మరోసారి దివ్యాం గులకు త్రీ వీలర్స్ స్కూటీలను పంపిణీ చేస్తామ న్నారు. ఇంకా ఎవరికైనా దివ్యాంగులకు పరిక రాలు అందలేదని భావిస్తే వారు ఒక అర్జీని అధికా రులకు అందించాలని ప్రతి ఒక్క దివ్యంగులకు పరికరాలను పంపిణీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ,హజ్ కమిటీ చైర్మన్ బి. గౌస్ లాజం, హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ బడిగింజల విజయలక్ష్మి, ఆర్డీవోశ్రీనివాసులు,మున్సిపల్‌కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజలు

# సంక్షేమ పథకాలు కావాలంటే జగన్‌ను గెలిపించుకోవాలి

## తండ్రి బాటలో తనయుడు - తప్పుడు ప్రచారం చేసే ప్రతి పక్షాలను ప్రజలు తిప్పి కొట్టాలి - రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** రాష్టంలో సంక్షేమ పథకాలు యధావిధిగా అమలవ్వాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేసుకోవాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ సచివాలయం వద్ద గురువారం స్థానిక సర్పంచ్ మేరువ బాలాజీ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంతోషంగా ఉన్నారన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు ఉచిత వైద్యం అందేలా ఏర్పాటు చేశారన్నారు. నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, తండ్రి బాటలో పయనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఆయన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఇలా కొందరు ఆయనకు చెప్పిన సలహాలు, సూచనల ప్రకారం నవరత్నాలను ప్రవే శ పెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం జరిగిందన్నారు. వైఎస్సార్ కుటుంబం ప్రజలకు ఇచ్చిన మాటను తప్పరని, మడమను తిప్పరన్నారు. విద్యార్థులు చదువు కోవడానికి తల్లులఖాతాలోఅమ్మవడి నగదును జమ చేయడం, ఇలా మరికొన్ని సంక్షేమ పథకాలకు సంబంధించి నేరుగా బటన్ నొక్కుతూనే లబ్ధిదా రుల బ్యాంకు ఖాతాల్లో జమఅవడం జరుగు తుందన్నారు. ప్రతి పక్షాల మాటలను నమ్మవద్దని, భవిష్యత్ గ్యారెంటీ అని ప్రజల వద్దకు వెళ్లి తప్పుడు ప్రచారం చేసే వారినితిప్పికొట్టాలనిఅన్నారు. ఈ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకునేందుకు అందరూ ఆదరించాలని, తనకు రాజంపేట ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం గ్రామ వాలంటీర్లకు కిట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్ర మలోవైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మేరువ మల్లీశ్వరి,ఎంపీటీసీలుశివయ్య, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సయ్యద్ నూర్, పార్టీ నాయకులు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, మేకపాటి అయ్యవార్ రెడ్డి, కనపర్తి సుబ్బారెడ్డి, ఈశ్వరయ్య, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కె.వి. సుబ్బయ్య, రావుల సుబ్బారెడ్డి, క్రిష్ణ, సర్పంచ్లు శ్రీకాంత్, జానకి రామయ్య, నాగం నరసింహారెడ్డి, తుర్రా ప్రతాప్, వావిళ్లశ్రీనివాసులరెడ్డి,కెవి.సుబ్బారెడ్డి,అనీల్ కుమార్‌రెడ్డి,వెంకట్,టి.వి.సుబ్బారెడ్డి.సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే...

## - మండల వైసీపీ అధ్యక్షులు రాజారాం రెడ్డి



**రాజుపాళెం మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జగనన్న ఎక్కువగా సంక్షేమ పథకాలన్నీ మహిళలు పేరు మీదనే అందించారని మండల వైసీపీ నాయకుడు గుద్దేటి రాజారాం రెడ్డి అన్నారు .గురువారం రాజుపాళెః మండలం తొండలదిన్నె గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా వైసిపి పార్టీ జెండాను ఇంచార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, రాజారాం రెడ్డిలు ఎగరవేశారు అనంతరం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన జగనన్న ప్రభుత్వం ద్వారా అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామసభలో రాజారాం రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు బ్యాంకుల ద్వారా ఈ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున రుణాలను అందించార న్నారు అంతే కాకుండా గతంలో వారు తీసుకున్న రుణాలను కూడా విడతలగామాఫీ చేసి మహిళల సంక్షేమానికి జగనన్న పెద్దపీట వేశారన్నారు ఆ సొమ్మును కూడా మహిళల ఖాతాలోనే వేయడం జరిగిందన్నారు ఈ ప్రభుత్వం ద్వారా అందుకున్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో మళ్లీ వైసీపీ జెండా ఎగరవేసేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ప్రతి గ్రామ పంచా యతీకి సంక్షేమ పథకాలు రైతులకు రైతు భరోసా ఇన్పుట్ సబ్సిడీ సకాలంలో పంటల బీమా తదితర అభివృద్ధి పనుల వల్ల వైసిపి ప్రభుత్వంతో కోట్లాది రూపాయలు ప్రయోజనం జరిగిందన్నారు ఏరవపాళెం గ్రామపంచాయతీకిరూ,19,86,68, 636 కోట్లాది రూపాయలు ప్రయో జనం చేకూరింది అన్నారుఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి ఎంపిటిసి సభ్యురాలుగుద్దేటిసుభాషిణి,శివ నాగిరెడ్డి, మండల వైసీపీనాయకులుగోవర్ధరెడ్డి,శివశంకరరెడ్డి ,వెంకటరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసులరెడ్డి జ్ఞానానందం, జయరామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# రెడ్డివారిపల్లె-1లో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమం



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మండలంలోని,రెడ్డివారిపల్లె-1 గ్రామ సచివాలయంలో "వై ఏపీ నీడ్స్ జగన్" (ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి) కార్యక్రమాన్ని వైకాపా ప్రజాప్రతినిధులు,నాయకులు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలు సమక్షంలో సచివాలయ డిజిటల్ బోర్డ్ ఆవిష్కరణ మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు ఉన్న అర్హులందరికీ అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తూ,సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నాం న్నారు. గొప్ప పరిపాలన అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి,మండల కన్వీనర్ సదాశివ రెడ్డి,జడ్పీటీసీ ఆర్.ఎల్ రమణా రెడ్డి,ఎంపీపీ నరసింహులు,సింగల్ విండో చైర్మన్ రెడ్డి శేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ జయప్రకాష్,పంచాయతీ సర్పంచ్ నరేంద్ర, ఎంపీటీసీలు, పం చాయతీ సర్పంచులు మధు,చెన్నారాయుడు,ఎంఎల్ ఓ మౌలాలి, పంచాయతీ నాయకులు,గృహ సారధులు,సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్స్, మండల నాయకులు,మండల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత నాగలక్ష్మికి సన్మానం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** విద్యామృత్ మహోత్సవం 2022 2023 వ సంవత్సరానికి గాను జాతీయస్థాయిలో అవార్డు పొందిన నాగలక్ష్మి దేవి గారిని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ మైదుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి పద్మలత ,నరహరి శర్మ చేతుల మీదుగా దృశ్యాలువ పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధుల పట్ల అంకిత భావంతో పనిచేస్తే ఇలాంటి అరుదైన అవార్డులను పొందవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలోఎస్టియు రాష్ట్ర కమిటీ కన్వీనర్ కే పాలకొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశ్వర రెడ్డి, రీజనల్ కన్వీనర్ బి కే సురేష్, మండల శాఖ అధ్యక్షులు రమణయ్య ,ప్రధాన కార్యదర్శి చెన్నకే ప్రసాద్ ,శెట్టి వారి పల్లె హై స్కూల్ హెడ్మాస్టర్ అహల్య భాయ్, ఎస్టియునాయకులు ఈశ్వరయ్య ,రవీందర్ రెడ్డి ,ఆబిద్ ఆలీ ,ఎస్ ఎస్ కృష్ణయ్య ,మనోహర్, శ్రీదేవి ,కిరణ్ కుమార్, భారతి ,లలిత కుమారి, రేఖారాణి ,కె.వి రాజు మరియు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఘనసన్మానం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని పాత్రికేయులను వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న గురువారం పోలీస్ స్టేషన్లో సత్కరించి డైరీ పెన్ను ఇవ్వడం జరిగింది, నవంబర్ 16వ తేదీన జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకొని పాత్రికేయ సోదరులను సత్కరించాలనుకున్నానని కానీ పని ఒత్తిడి కారణంగా ఆలస్యమైందన్నారు. ఈ మండలంలోని పాత్రికేయులు, పోలీసులు ఒక కుటుంబ సభ్యుల వలే కలిసిమెలిసి ఉండడం ఎంతో సంతోషకరంగా ఉంది అన్నారు. ఏదేమైనాప్పటికీ కొన్ని రోజులపాటు ఆలస్యమైనా పాత్రికేయులను గౌరవించాలని ఆలోచనతో తాను ఈ చిన్న కార్యక్రమాన్ని చేపట్టానన్నారు, అనంతరం శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఎస్ ఐ పెద్ద ఓబన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వరరెడ్డి, వివిధ పత్రికల పాత్రికేయులు, పోలీసులు పాల్గొన్నారు





# ఎయిడ్స్ డే ర్యాలీ విజయవంతం చేయండి

**పులివెందుల మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి పులివెందుల విభాగపు కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సుఖ వ్యాధుల కౌన్సిలర్ బాదల్ వలీ, స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం దశాబ్దాల తరబడి అటు ప్రభుత్వము ఇటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. 1988 నుండి ప్రతి సంవత్సరం డిసెంబరు ఒకటో తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకుంటూ వస్తున్నామన్నారు. సంక్రమణ వ్యాప్తి వల్ల కలిగే ఎయిడ్స్ మహమ్మారిగురించిఅవగాహన కల్పించడానికి అలాగే వ్యాధితో మరణించిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలియ జేయడం కోసం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. హెచ్ఐవి వైరస్ రోగ నిరోధక వ్యవస్థపై దాడి చేస్తుందన్నారు దీంతో ఇతర వ్యాధులకు దాన్ని నిరోధకతను తగ్గిస్తుందని తెలిపారు. సం క్రమణ వ్యాప్తి ద్వారా అనగా లైంగిక సంభోగం, రక్త మార్పిడి, కలుషిత సూదులు, సిరంజిలు, హెచ్ఐవి సోకినవారి నుంచి వ్యాపిస్తుందన్నారు. నెలల తరబడి జ్వరము, వాంతులు వీరేచనాలు, దగ్గు, జలుబు ఎంతకు తగ్గక పోవడాన్ని హెచ్ఐవి లక్షణాలుగా గుర్తిస్తారు అన్నారు. తొలి దశలోనే సకాలంలో మందులు వాడితే ఎయిడ్స్ నుంచి కొంతవరకు ఉపశమనం కలుగుతుందన్నారు. హెచ్ఐవి సోకినవారు ఎలాంటి మత్తు పదార్థాలను తీసుకోకూడదన్నారు. హెచ్ఐ వి సోకినవారు ఇలా చాలా జాగ్రత్తలు వహిస్తే కనీసము 25 సంవత్సరాలు బతికే అవకాశం ఉందన్నారు. ఒకవేళ బిడ్డ కడుపులో ఉండగా తల్లిలో హెచ్ఐవి లక్షణాలు కనిపిస్తే పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా తగిన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. పుట్టిన బిడ్డకు ఏడాదిన్నర పాటు సిరప్ఇస్తామన్నారు. అలాగే సుఖ వ్యాధులు సోకిన వారికి కూడా తగిన మందులు అందు బాటులో ఉన్నాయని,వీటిని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందజేస్తారన్నారు. సుఖ వ్యాధులు ఉన్నవారు ఎలాంటిఆందోళనచెందాల్సిన అవసరం లేదన్నారు. వీరికిఖరీదైనమందులనుప్రభుత్వం ఉచితంగాఅందజేస్తుందన్నారు. వీటిని సుఖ వ్యాదిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎయిడ్స్ నియంత్రణ కోసం పులివెందుల పట్టణంలో శుక్రవారం తలపెట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట



**నిమ్మనపల్లె మేజర్‌న్యూస్:** నిమ్మనపల్లె మండలం అగ్రహారంలో వీరభద్ర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజా మునుంచే వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తునవిగ్రహప్రతిష్టకార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకుతీర్థ ప్రసాదాలు అందజేశారు. టీడీపీనాయకులుఆర్ జే వెంకటేష్, రాటకొండ మధుబాబు, పూల మురళి పాల్గొన్నారు.

# కూన సుధాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా అనాధలకు యాచకులకు అన్నదానం

## శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్..



**కడప మేజర్ న్యూస్ :** అన్నదానం పుణ్యకార్యం అంటూ పేద ప్రజలకు, యాచకులకు, అనాధలకు అన్నదానం, కూన సుధాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడప నగరంలోని యాచకులకు అనాధలకు అన్నదానం నిర్వహించడం జరిగింది, మనకు ఉన్నదాంట్లో మరొకరికి సహాయ పడడం మంచి కార్యం అంటున్న శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి, కూన సుధాకర్ రెడ్డి తను జన్మదిన సందర్భంగా కొంతమందికి అన్నం పెట్టడం అభినందనీయమని అభినందించారు, ప్రతి ఒక్కరూ ఇలానే ఆలోచించి మనకు ఉన్నదాంట్లో మరొకరికిసహాయ పడడం చేయాలని పేర్కొన్నారు, మంగళవారం పుట్టినరోజు జరుపుకున్న కూన సుధాకర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పు, మంచి చదువులు చదివి, గొప్పగా ఎదిగి, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలు కలిగి ఆనందంగా జీవించాలని ఆ దేవుని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు, సహాయం చేయడం సంతృప్తి కార్యం అని అన్నారు..





# రబీలో వేసిన పంటలు ఈ క్రాప్ చేసుకోండి

## – వ్యవసాయ అధికారి పి.అమర్నాథ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు రబీలో సీజన్లో పంటలు సాగుచేసిన పంటలకు పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. గురువారం దువ్వూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ దువ్వూరుమండలంలోని అన్ని గ్రామాల పరిధిలోని రైతులు రబి సీజన్లో సాగు చేసిన పంటలకు అనగా ఎండకారు సీజన్లో అక్టోబర్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు సాగుచేసిన పంటలైన మినుము, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, ఇతర పంటలు కచ్చితంగా పంట నమోదు అనగా ఈ క్రాప్ మీ పరిధిలోని రైతు భరోసాకేంద్రం దగ్గరికి వెళ్లి సంబంధిత వివరాలు ఇచ్చి పంట నమోదు తప్పకుండా చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకోకపోతే పంట నష్టపరిహారము, పంటల బీమా, మద్దతు ధరతో పంట కొనుగోలు ఇవేమి రైతుకు వర్తించవు,కావున తప్పకుండా పంట నమోదు చేసుకోవాల్సిడిగా రైతులందరికీ తెలియజేస్తున్నాము అని అన్నారు. ఇంకా వివరములు తెలుసుకోవాలను కుంటే మీ దగ్గరలోని రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ అధికారులను అడిగి తెలుసుకోవాలని అమర్నాథ్ రెడ్డి తెలిపారు.

# మధ్యాహ్న భోజనం పథకానికు అవసరమైన వంట పాత్రలు పంపిణీ

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకానికు అవసరమైన వంట పాత్రలు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం ప్రారంభంలో మొదటి సారిగా వంట పాత్రలు పంపిణీ చేశారు. ఆ తరువాత 2023-24 సంవత్సరానికి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆయా పాఠశాలలను వివిధ కేటగిరీలుగా విభజించి, వాటి ప్రకారం వంట పాత్రలు పంపిణీ చేశారు. వీటిలో భాగంగా హస్తాలు, బేసిన్ లు, దబరాలు, గరిటెలు, కడాయి, కురిపిలను పంపిణీ చేశారు. ఏ-కేటగిరీలో 28 పాఠశాలలు, బి- కేటగిరీలో 08 పాఠశాలలు, సీ-కేటగిరీలో 10 పాఠశాలలు, డి-కేటగిరీలో 01 పాఠశాల, ఈ- కేటగిరీలో 01 పాఠశాల, ఎఫ్- కేటగిరీలో 03 పాఠశాలలు, మొత్తంగా 51 పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల మం డల విద్యా శాఖాధికారులు జి. ఎల్.వి.ఎస్. శివ ప్రసాద్, జి.వెంక టేశ్వర్లు మండల విద్యా శాఖ సిబ్బంది పాల్గొ న్నారు. అదేవిధంగా మండ లంలోని ప్రాథ మిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ప్రభుత్వ జూనియర్ కళా శాలలకు యూరినల్స్ టాయిలెట్స్ సంబంధిం చిన క్లీనింగ్ కెమికల్స్ కూడా పంపిణీ చేయడం జరిగిన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన అవసరం



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల అవగాహన అవసరమని జెడ్పీటీసి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని మూలపల్లి గ్రామ పంచాయతీలో గురువారం సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బమ్మ అధ్యక్షతన మా సంకల్పం అభివృద్ధి చెందిన భారతదేశం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసి సభ్యులు ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్, వ్యక్తిగత మరుగుదొడ్లు, రైతు ఋణ మాఫీ, పక్కా గృహాలు,సబ్సిడీతోగ్యాస్‌వంటి 17 రకాల పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం ఏఓ నాగభూషణం, ఈఓపిఆర్డీ పులిరామ్ సింగ్, పి. కొత్తపల్లి పిహెచ్సీ వైద్యాధికారి రంగలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఐసీడియస్, వెలుగు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వసతి గృహ విద్యార్థులు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం శ్రీనివాస థియేటర్ సమీపంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులు గురువారం ప్రాంతీయ ఆసుపత్రి లోని రక్తనిధి యందు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొయినుద్దీన్ రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. రక్తనిధిసిబ్బందిఅన్నమ్మల్, కుమార్ పాల్గొన్నారు.



# నేడు సర్వసభ్య సమావేశం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు ఎంపిడిఓ కార్యాలయంలో నేడు ( శుక్రవారం)మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఉదయం10 గం "లకు నిర్వహించబడుతుందని, సదరు సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు,పంచాయితీ సర్పంచులు,ప్రత్యేక ఆహ్వానితులు, సింగిల్‌విండో,రైతుభరోసా,మార్కెట్‌యార్డ్ చైర్మన్లు,మండల స్థాయి అధికారులు తప్పక సమావేశమునకు హాజరు కావాలని, మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలఅధికారులువారివారిశాఖలకుసంబంధించిప్రగతి నివేదికలు సమర్పించవలసిందిగా ఎంపీడీవో అశ్విని విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.

# చంద్రబాబును కలిసిన పంతగాని నరసింహ ప్రసాద్

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడురేణిగుంటవిమానాశ్రయంలో,రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీకినాయకులు,రాష్ట్రసాంస్కృతవిభాగంఅధ్యక్షులుపంతగాని నరసింహ ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన వెంట కొన సాగారు.



# ఎస్ఆర్ఐటి కళాశాల ప్రాంగణము నియామకాలలో విద్యార్థులు ఎంపిక



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** నాగపూర్‌కు చెందిన బ్లూ డేనియో సీ సర్వీసెస్ వారు గురువారం బిటెక్ ఫైనల్ ఈయర్ ఈసిఈ, ఈఈఈ, సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ బాయ్స్ కు ఎలక్ట్రో టెక్నికల్ ఆఫీసర్ ఉద్యోగాల కొరకు నిర్వహించిన క్యాంపస్ రిక్రూర్మెంట్ (ఆన్లైన్) నందు ఎస్సారైటీ ఈసిఈ విద్యార్థులు చంద్ర కిరణ్ రెడ్డి, రమేష్, జయభారత్ రెడ్డి, షణ్ముగమ్, ఈఈఈ లో సాయి సుధీర్ రెడ్డి, వెంకట శివ, చంద్ర ప్రశాంత్, సయ్యద్ అన్సర్ మొత్తం 8 మంది సెలెక్ట్ అయినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి 4.5 లక్షల మంది 5.25 లక్షల వరకు వేతనం ఇవ్వడం జరుగుతుందని ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభివందించారు.

# కోటావూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథం...

బి.కొత్తకోట, మేజర్‌న్యూస్: బి.కొత్తకోట మండలం కోటావూరు గ్రామపంచాయతీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథానికి ఎంపీడీవో శంకరయ్య తోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి ప్రపంచంలోనే అగ్రగామి దేశంగానిలపాలనే ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పలు శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజలకు అందుతున్నాయి అనే విషయాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య,ఎంపీపీలక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ రామచంద్ర, సర్పంచులు ప్రమీల, నాగిరెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, ఎంఈఓ రెడ్డి శేఖర్, వెలుగు ఏటీఎం మురళి, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పెన్నులు పంపిణీలో ట్రస్ట్ ఛైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి



**చెన్నూర్ మేజర్‌న్యూస్ :** విద్యార్థులంతా చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు. కాజీపేట మండలం దుంపలగట్టు గ్రామానికి చెందిన చెమ్మిరెడ్డి శివారెడ్డి సహకారంతో చెన్నూరు మండల పరిధిలోని టి.రామాపురం ఎస్టి కాలనీలో ఉన్న పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు శ్రీ వెంకటలక్ష్మి చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ట్రస్ట్ ఛైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసు నుంచే ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకోవాలని తెలిపారు. చదువు మనిషికి చాలా అవసరమన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి అక్షరం విద్యార్థులకు ఉపయోగపడేదేనని ప్రతి ఒక్కరూ విద్యావంతులుకావాలన్నారు. విద్యార్థులకు సహకారం అందించిన చెమ్మిరెడ్డి శివారెడ్డికి అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమంలో చెమ్మిరెడ్డి శివారెడ్డి,నవనీశ్వర్ రెడ్డి, అమర్నాద్ రెడ్డి,టీచర్ రావు శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..





# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో టిడిపి నేత సుగవాసి

**రాయచోటి మేజర్, న్యూస్:** గురువారం మధ్యాహ్నం రాయచోటి పట్టణంలోని సీఐ రోడ్డులోముద్దిశెట్టిక్రిష్ణయ్యనూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు, రాయచోటి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగ వాసిప్రసాద్ బాబు హాజరై శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆయ నతోపాటు మన్నేరు రామాంజి, బడిశెట్టి రవి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఏఎన్ఎమ్స్/హెల్త్ సెక్రెటరీస్ రాష్ట్ర సదస్సుకు తరలిరండి

– అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ ఏఎన్ఎమ్స్/హెల్త్ సెక్రెటరీస్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా డిసెంబర్ 3వ తేదీన విజయవాడలో రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేయడం జరి గిందని,ఈ సదస్సుకు సచివాలయ ఏఎన్ ఎమ్స్/ హెల్త్ సెక్రటరీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని సచి వాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి పిలుపునిచ్చారు. గురువారం సాయం త్రం స్థానిక ఎస్టియు (టీవీ రెడ్డి భవన్) నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామ,వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ యొక్క న్యాయమైన డిమాండ్లు, వాటిపరిష్కారంపైకార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. మన సమ స్యలు అన్నింటినిరాష్ట్ర సదస్సులో చర్చించుకుని నిర్ణయం తీసుకుని,ప్రభుత్వంతో చర్చలు జరిపి పరి ష్కారం అడుగులువేయుటకుగ్రామ,వార్డు సచి వాలయం లోపనిచేస్తున్నటువంటిఏఎన్ఎమ్స్/హెల్త్ సెక్రెటరీస్ డిసెంబర్ నెల 3వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సులో ఎక్కువసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** రబీలో సాగుచేసిన పంటలను ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని వల్లూరు మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి తెలిపారు ఈ పంట నమోదు వల్ల రైతులకుకనీసమద్దతుధరకుఅమ్ముకునేఅవకాశం పంట నష్టపోయినప్పుడు పంటలబీమా సున్నా వడ్డీ పెట్టుబడి రాయితీ తదితర ప్రభుత్వ పథకాలకు ఈక్రాప్‌తప్పనిసరిఅవుతుందన్నారు కొత్తగా సాగులోకి వచ్చిన ఉద్యానవన పంటలు కూడా పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌనిక రైతులు పాల్గొన్నారు..

# క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన ఎంపీపీ

**చెన్నూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుతం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలోగురువారంమండలంలోని సచివాలయాలకు క్రికెట్, బ్యాట్మెంటన్,వాలీబాల్,కోకో కబడ్డీ వంటి క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా సామాగ్రినిఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టా త్మకంగా ప్రవేశపెట్టినఅడుదాంఆంధ్రాక్రీడాపోటీలనుసచివాలయ సిబ్బంది సమన్వయం తో ఇచ్చిన షెడ్యూల్డ్ మేరకు క్రీడలను విజయవంతం చేయాల న్నారు. అంతేకాకుండా అడుదాం ఆంధ్రా కార్యక్రమము గురించి ప్రజలకు అవగాహన కల్పించి 15 సంవత్సరముల పైబడిన యువతి యువకులు క్రీడాపోటీలలో పాల్గొనేటట్లు చేయాలన్నారు. మండలంలోని క్రీడాకారులు సచివాలయ స్థాయిలోక్రీడల్లోరాణించిరాష్ట్ర స్థాయికి వెళ్లాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శాసనసభ్యులు పి.రవీంద్రనాథ్ రెడ్డి క్రీడల్లో చెన్నూరు మండలానికి మంచి పేరుతీసుకురావాలనికొరారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం శర్మ,పరిపాలన అధికారిని శకుంతల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# రజక సాధికార కమిటీ రాజంపేట పార్లమెంట్ సభ్యుడుగా ఎం.రామ్మూర్తి

– శుభాకాంక్షలు తెలిపిన రజక సంఘం నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రజక సాధికార కమిటీ రాజంపేట పార్లమెంట్ సభ్యుడుగా ముదిమడుగు రామ్మూర్తిని నియమించారు. గురువారం మదనపల్లి పట్టణం స్థానిక అన్నమయ్య సర్కిల్ టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపుసాల రామకృష్ణ, మదనపల్లి ఇంచార్జి దొమ్మల పాటి రమేష్,టిడిపి బీసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్యల చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన సేవలను గుర్తించి అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు,రాష్ట్ర కన్వీనర్ గుర్రపుసాల రామకృష్ణ,మదనపల్లి ఇంచార్జి దొమ్మల పాటి రమేష్,టిడిపి బీసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్యతో నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి రజకులను సమాయాత్తం చేయడంతోపాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.

# జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్‌గా కానాల ఓబుల్ కొండారెడ్డి...



ఓబుల కొండారెడ్డి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్‌గా కానాల ఓబుల కొండారెడ్డిని నియమించినట్లు ఓబుల కొండారెడ్డి తెలిపారు. గురువారం ఓబుల కొండారెడ్డి దువ్వూరులో మాట్లాడుతూ తనను జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్‌గా నియమించినట్లు ఆయన తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపాల్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు ఓబుల్ కొండారెడ్డి తెలిపారు .జిల్లాలో వ్యవసాయ సమస్యలను ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలనని ఆయన తెలిపారు.

# సీడాఫ్‌తో గ్రామీణ యువతకు ఆసరా...

DDU-GKY Deen Dayal Upadhyaya Grameen Kaushalya Yojana — Empowering India • Powering the World — SEEDAP

కడప మేజర్ న్యూస్ :

గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు మంచి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి అందుకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన అనేది భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్. ఈ కార్యక్రమం యొక్క దృష్టి "గ్రామీణ పేద యువతను ఆర్థికంగా స్వతంత్రంగా మరియు ప్రపంచవ్యాప్తంగా సంబంధిత శ్రామిక శక్తిగా మార్చడం". కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు చెందిన 18 నుండి 35 ఏళ్ల మధ్య వయసుగల గ్రామీణ యువతపై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణలో ఎస్సీ ఎస్టీ వారికి 50 శాతం, మైనార్టీలకు 15 మహిళలను 33 శాతం మందిని ఎంపిక చేయడం జరుగుతుంది.



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో...

రాష్ట్ర స్థాయి సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాఫ్) డి.డి.యూ.జి.కే.వై ప్రోగ్రామ్‌ను అమలు చేయడానికి నోడల్ ఏజెన్సీ. ఆంధ్రప్రదేశ్ లో సీడాఫ్ గ్రామీణ యువతకు ఆసరాగా నిలుస్తోంది. సీడాఫ్ యొక్క విజన్ మరియు మిషన్ వ్యవస్థీకృత రంగంలోని ప్రతి పేద గ్రామీణ కుటుంబానికి కనీసం ఒక ఉద్యోగాన్ని అందించడం లక్ష్యం 18-35 సంవత్సరాల మధ్య వయస్సు గల పాఠశాల/కళాశాల డ్రాప్ అవుట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామీణ నిరుద్యోగ

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డిడియుజికేవై పథకం సీడాఫ్ ద్వారా శిక్షణ
- ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువత సీడాఫ్ ఆసరా
- ఏపీని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యం....
- నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌తో అత్యుత్తమ ఫలితాలు
- పేదలకు పైసా ఖర్చు లేకుండా నైపుణ్యాభివృద్ధి
- అత్యాధునిక వసతులతో బోధన
- ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ
- ఆర్థికంగా నిలదొక్కునేందుకు ఉపాధి కల్పన

యువతకు. నైపుణ్యం అభివృద్ధి ఉపాధి అవకాశాలను కల్పించడం.

### ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ ఏజెన్సీ...

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అమలు చేయడానికి ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ ఏజెన్సీగా నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సీడాఫ్‌తో ఎంప్యానెల్ చేయబడింది. కడప నగరంలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా పైసా ఖర్చు లేకుండా మంచి వసతి క్వాలిటీతో కూడిన శిక్షణ అత్యాధునిక కంప్యూటర్, డొమైన్ ల్యాబ్‌లు, ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన అభ్యర్థులకు వారి జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఉంది. ఇక్కడ ఉన్న ట్రైనర్స్ శిక్షణ పొందుతున్న వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ యువతలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు



పాటుపడుతున్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మంచి ప్రచారాన్ని నిర్వహిస్తోంది. ప్రధానంగా డిమాండ్‌తో నడిచే మరియు మార్కెట్‌లో స్థిరంగా ఉండే కోర్సులలో శిక్షణలను అందించడంపై దృష్టి సారిస్తోంది నిహర్ స్కిల్ ఎడ్యుకేషన్. హెల్త్ కేర్ రంగంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్స్ రంగంలో కంప్యూటర్ హార్డ్వేర్, ఐటీ సెక్టర్లో రంగంలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కోర్సులలో నాలుగు నెలల పాటు శిక్షణ ఇస్తారు. అదనంగా స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్ బేసిక్ కంప్యూటర్ ఇంటర్నెట్ ను కూడా ఈ శిక్షణలో భాగంగా నేర్పిస్తారు. శిక్షణ సమయంలో ఉచిత రెసిడెన్షియల్ క్వాలిటీ ట్రైనింగ్‌లను అందిస్తోంది. ప్రొజెక్టర్‌లతో కూడిన తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డొమైన్ ల్యాబ్‌లు, యూనిఫారాలు, శిక్షణ సామగ్రి, ఆహారం మరియు వసతి, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన బీమాలు మరియు అభ్యర్థులకు మరెన్నో సౌకర్యాలు కల్పిస్తారు,ఈ ప్రోగ్రామ్ యొక్క ఉత్తమ భాగం ఏమిటంటే, అభ్యర్థులు తమ నాలుగు నెలల శిక్షణను పూర్తి చేసిన తర్వాత, మంచి జీతంతో ఉన్న ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది. ఇలాంటి శిక్షణ అవకాశాలను గ్రామీణ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ సంస్థ కోరుతోంది.

## ఏపీని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యం....

### మంచి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు



రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో మంచి శిక్షణ అందించి వారికి ఉపాధి కల్పించే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్నాం గత పది ఏళ్లలో 1. 24 లక్షల మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఇప్పటికి 89, వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రెండవ స్థానంలో నిలిచింది నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్రం మూడో స్థానం సాధించింది అపోలో, బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, రాంకీ సంస్థలు తదితర వాటితో కలిసి పని చేస్తూ అందులో ఉద్యోగ అవకాశాలు కల్పించాం ఎక్కువగా 60 శాతం మంది మహిళలు సీడఫ్ సహకారంతో శిక్షణ పొంది వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల కుటుంబంలోని నిరుద్యోగ యువతకు ఈ శిక్షణలో ప్రాధాన్యత ఇచ్చాం అంతేకాకుండా ఎస్సీ ఎస్టీ కుటుంబాల్లోని యువతీ యువకులకు అవకాశాలు అందించాం. డి.డి.యు.జి.కే.వై సీడాఫ్ తో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో రాష్ట్రాన్నిప్రథమస్థానంలోనిలిపేందుకుపాటుపడుతున్నాం

**- ఎం. కె. వి. శ్రీనివాసులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీడాఫ్)**

## గ్రామీణ యువతకు ప్రోత్సాహం



డిడియుజికేవై పథకం సీడాఫ్ ద్వారా గ్రామీణ యువతకు మంచి ప్రోత్సాహం అందించి వారి నైపుణ్యానికి అనుగుణంగా ప్రవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. ఈ పథకాన్ని నిరుద్యోగులు మధ్యలో చదువు మానేసిన వారు సద్వినియోగం చేసుకోవాలి. ఈ శిక్షణకు ఏర్పాటుచేసిన సెంటర్లలో మంచి నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు వారికి అవసరమైన వసతులు కూడా కల్పించడం జరిగింది.

**- డి ఆనంద్ నాయక్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్‌డిఏ, వైఎస్‌ఆర్ జిల్లా .**

## అన్ని రంగాల్లో నైపుణ్య శిక్షణ



వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగంపై గ్రామీణ యువతకు సీడాప్ ద్వారా మంచి నైపుణ్యం శిక్షణ అందిస్తున్నాం. వాటి ద్వారా కూడా మంచి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఎలక్ట్రికల్ వాహనాలు సోలార్ ఎనర్జీ ఇవి ఎలక్ట్రానిక్స్ పై మంచి శిక్షణ అందిస్తున్నాం. ఉమ్మడి జిల్లాల్లో ఈ నైపుణ్య శిక్షణకు సంబంధించి ఆరు సెంటర్లు నడుస్తున్నాయి.

**- ఎన్. వేణుమాధవ్, జాబ్స్ డెవలప్మెంట్ మేనేజర్ ( సీడాఫ్ )వైయస్సార్ కడప, అన్నమయ్య (జిల్లాలు)**

## కమ్యూనికేషన్ స్కిల్స్‌లో నైపుణ్యం సాధించా..



మా కుటుంబం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నాము కుటుంబంలో ఆర్థిక సమస్యల వల్ల తదుపరి చదువు కోసం వెళ్లలేదు. డిగ్రీ మధ్యలోనే మానేశాను ఖాళీగా ఉన్న సమయంలో నాకు డిడియు జికేవై పథకం గురించి న్యూస్ పేపర్ ద్వారా తెలిసింది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సు నేర్చుకుని శిక్షణలో చేరాను.ఇప్పుడు నేను కమ్యూనికేషన్ స్కిల్స్‌లో బాగా నైపుణ్యం సాధించాను.

**-బి.చందు, అమ్మ పల్లి (గ్రామం) కంబదూరు (మండలం) అనంతపురం.**

## భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా శిక్షణ



నేను కంప్యూటర్ హార్డ్వేర్ కోర్సు నందు చేరాను ఈ కోర్స్ వల్ల నా భవిష్యత్తు ఉపయోగ పడే విధంగా నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ లో శిక్షణ ఇస్తున్నారు మా కుటుంబం అంతా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న నాకు మా అక్క ద్వారా డి డి ఈ జి కే వై పథకం సీడాఫ్ శిక్షణ ద్వారా ఇస్తున్నట్లు తెలుసుకున్నాను ఈ శిక్షణ ద్వారా కంప్యూటర్ హార్డ్వేర్ గురించి పూర్తిగా సమాచారం నేర్చుకుంటున్నాను

**- జి .రమేష్, అప్పన్నపల్లి (గ్రామం) చాగలమర్రి (మండలం) నంద్యాల జిల్లా.**

## స్వతంత్రంగా ఎదిగేందుకు దోహద పడింది



కడపలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ద్వారా నేను స్వతంత్రంగా అభివృద్ధి చెందిందుకు ఈ శిక్షణ ఉపయోగ కరంగా మారింది. నేను కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు స్టేజి ఫియర్ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో బాగా నైపుణ్యం సాధించాను. ఇంటర్మీడియట్ వరకు చదివి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న సమయంలో సోషల్ మీడియాలో నైపుణ్య శిక్షణ గురించి మా అన్న ద్వారా నాకు తెలిసింది. నేను ఈ శిక్షణలో చేరాను.

**- ఎం. అంజలి, పెన్నా పేరు, ఒంటిమిట్ట (మండలం), వైయస్సార్ జిల్లా**

## నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌తో మెరుగైన శిక్షణ..



నిరుద్యోగులకు మంచి శిక్షణ ఇచ్చి వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి మంచి శిక్షణను నిహార్ సిల్క్ ఎడ్యుకేషన్ అందిస్తోంది. వారి అర్హతను బట్టి మంచి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాము. ఈ పథకం ద్వారా దాదాపు 450 మంది పైగా శిక్షణ తీసుకోవడం జరిగింది.అందులో 350 పైగా ఉపాధి కల్పించడం జరిగింది. ఈ శిక్షణ పొందాలనుకున్న అభ్యర్థులు **9063082227 /8341056789** ఫోన్ నెంబర్లకు సంప్రదించాలి.

**- ఎన్. సుబ్బారామిరెడ్డి, ఏపీ రీజనల్ కోఆర్డినేటర్, నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్**

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు, ప్రతినిధి మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణమునందు అభ్యాస్ జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న ప్రముఖ గాయత్రి హాస్పిటల్ నందు చికిత్స పొంధుతున్న చంద్ర అనే వ్యక్తికి ఏబి నెగటివ్ రక్తం అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మెన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు జగన్ మోహన్ రెడ్డి ద్వారా గురువారం ఏబి నెగటివ్ రక్తదానంచేయించారు.కార్యక్ర మంలోఫౌండేషన్‌సభ్యులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో అంబలం పూజ

### – శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు అన్నభిక్ష వితరణ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె రూరల్ మండలం,కొత్తపల్లెలో బుధవారం రాత్రి హరిహర సుతుడు అయ్యప్ప స్వామి అంబలం పూజను అయ్యప్ప మాలదారులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కొత్తపల్లె గ్రామస్తులు మరియు మాలధారణ స్వాములు కోరిక మేరకు మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు కుటుంబ సమేతంగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని పూజ కార్యక్రమాలు అనంతరం అయ్యప్పస్వాములకు స్వయంగా శ్రీరామ రామాంజనేయులు సతీ సమేతంగా కుమారుడు హరిహరన్,కోడలు దీపికా,కుమార్తె శిల్ప సౌజన్య, అల్లుడు హరీష్ లతో కలిసి స్వాములకు అన్నవితరణ భిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామిమాల ఎంతో పవిత్రమైందని,41 రోజులపాటు అయ్యప్ప మాలధారులు కఠోర దీక్షలో స్వామిసేవలో ఉంటారన్నారు.ఆ హరిహర సుతుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్,స్టూడెంట్‌వింగ్‌అధ్యక్షులు సుప్రీం హర్ష, ఉపాధ్యక్షుడు జనసేన సోను,గని,పురుషోత్తం స్వామి మరియు కొత్తపల్లె గ్రామస్తులుపెద్దసంఖ్యలోపాల్గొనిస్వామివారితీర్థప్రసాదాలు స్వీకరించారు.

# విద్యుత్ అంతరాయం

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని రేపు అనగా, శుక్రవారం, 1.12.23న ఉదయము 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు 33 కెవి లైన్ వర్క్ ఉన్న కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. 33 కెవి పార్నపల్లి ఫిడర్ పరిధిలోని కర్నపాపయ్యపల్లి,వెలిదండ్ల,పార్నపల్లి కె. చెర్లోపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాఅంతరాయంఏర్పడుతుందనిఏవైనారైతుపరంగా చెట్లు నాటుకు నేది ఇంకా ఏమైనా పనులు ఉంటే విద్యుత్ అధికారులను సంప్రదించి పనిచేసుకోవాలనిలింగాలమండలవిద్యుత్ ఏఈ రమేష్ బాబు తెలిపారు.

# పలువురికి నివాళులు : మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్ :** రాయచోటి లోని కొత్తపేట రోడ్ ప్రకాష్ నగర్‌లో చమర్తి కృష్ణం రాజు మృతి చెందిన విషయం తెలిసి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశంనాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిభౌతికకాయానికినివాళులుఅర్పించి వారి కుటుంబసభ్యులనుపరామర్శించితనప్రగాఢసంతాపం తెలియజేశారు.అదేవిధంగా బోస్ నగర్ లో డ్రైవర్ సాయిప్పీర్‌మృతిచెందడంతోఅతనిబౌతికాయనికిని వాళులుఅర్పించికుటుంబసభ్యులను పరామర్శించారు.



# తమిళ సినీ హీరో విజయకాంత్ మరణం సినీ ఇండస్ట్రీకి తీరని లోటు : నల్లం రవిశంకర్ గాండ్ల

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** తమిళనాడు సినీ హీరో కెప్టెన్ విజయకాంత్ మరణం సినీ ఇండస్ట్రీకి తీరని లోటని కడపజిల్లా అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ నల్లం రవిశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇనిక్కుమ్ ఇలామాల్ చిత్రం ద్వారా 1979 లో తమిళ నాట సినీ రంగ ప్రవేశం చేసిన (పూర్తి పేరువిజయ రాజ్ అలగర్ స్వామి) విజయ్ కాంత్ తర్వాత తమిళ లో పలు విజయవంతమైన చిత్రాల్లో తెలుగులో ఆయన నటించిన కెప్టెన్ ప్రభాకర్ సినిమా సంచలన విజయం సాధించి ఆయన పేరు కెప్టెన్ విజయ్ కాంత్ గా సినీ ఇండస్ట్రీలో పేరు ఉంది అని తెలుగులో పోలీస్ కమిషనర్, ఎలక్షన్ ఆఫీసర్, ఇండియన్ పోలీస్, ఘరానా రాజా, పలు పోలీస్ పాత్రలో జీవించి నటించిన ఘనత కెప్టెన్ ది అని వివరించారు. అతను రాజకీయ నాయకుడు, సినిమా నటుడు అని, అతను ముఖ్యంగా తమిళ సినిమా రంగంలో పనిచేశాడని, అతను తమిళనాడు శాసనసభలో 2011 నుండి 2016వరకుప్రతిపక్షనాయకునిగా భాధ్యతలను చేపట్టాడన్నారు. రాజ కీయాలలోకి చేరక ముందు అతను సినిమా నట్నుడు, నిర్మాత, దర్శకునిగాఉన్నాడు.అతను ప్రస్తుతం దేశీయ ముర్పొక్కు ద్రవిడ కఝగం పార్టీ చర్మన్‌గా తమిళనాడు శాసనసభలోవ్యవహరిస్తున్నాడనితెలిపారు. అతను విరుధచలం, రిషివేం దియం శాసనసభ నియోజక వర్గాల నుండి రెండు సార్లు శాసనసభ్యునిగా ఎన్నిక య్యాడు. అతను దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డిఎండికె) రాజ కీయ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికూడావిరుధాచలం,రిషివండియం నియోజకవర్గం నుండి వరుసగా రెండుసార్లుశాసనసభ సభ్యునిగాపనిచేశాడని,ఆయన మరణం తీరనిలోటు అనివారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వైకాపా పాలనలో ఐఏఎస్ అధికారులకూ తప్పని తిప్పలు

### – టీడీపీ నేత ఆర్.జే.వెంకటేష్ విమర్శలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపి పాలనలో ఐఏఎస్ అధికారులకు ఇబ్బందులు తప్పలేదని రాజంపేట పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.గురువారం నిమ్మనపల్లె సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో జరిగిన నీరు–చెట్టు పనుల్లో భాగంగా మొత్తం రూ.20 వేలకోట్ల బిల్లులు పెండింగులో ఉన్నాయన్నారు.ఈ కారణంగా కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ముఖ్యంగా పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత వైసీపీ ప్రభుత్వంపై ఉందన్నారు.అయితే రోజులు గడుస్తున్నా బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లను ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు.దీంతో కాం ట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయినట్లు వివరించారు. ఈనేపథ్యంలో నీరు–చెట్టు పనుల్లో అవకతవకలకు పాల్పడి,బిల్లులు పాస్ చేయకుండా,అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఇద్దరు ఐఏఎస్ అధికారులకు నెలరోజుల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బుధవారం హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు.ఈ కేసులో అధికారులు అప్పీలుకు వెళ్లకుండా శిక్షణను యధావిధిగా అమలు చేయాలని ఆయన న్యాయస్థానాన్ని కోరారు.టీడీపీ పాలనలో ఐఏఎస్,ఐపీఎస్ అధికారులకు హోదా,గౌరవ మర్యాదలు ఉండేవన్నారు.కానీ జగన్ ప్రభుత్వంలో



మర్యాదలు పోయి కేసులు,శిక్షలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.విజిలెన్స్‌కమిటీఇచ్చిన నివేదిక ఆధారంగా హైకోర్టు సరైన తీర్పు ఇచ్చిందన్నారు. తప్పు చేసిన అధికారులకు శిక్ష వేస్తే,మరోసారి ఏ అధికారీ తప్పుచేయడన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌బిల్లులను వెంటనే రిలీజ్ చేయాల ంటూ ఆయనకోరారు.కార్యక్రమంలోనాయకులుఒంటి కొండరెడ్డెప్ప,ఎస్.జే.ప్రతాప్,కార్యకర్తలు పాల్గొన్నారు

# జనాభా దమాషా ప్రకారం బిసిలకు అన్ని రంగాలలో ప్రాధాన్యతనివ్వాలి

### బిసి జనగణన పారదర్శకంగా నిర్వహించాలి – జాతీయ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** జనాభా దమాషా ప్రకారం బిసి లకు అన్నిరంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి అన్నారు.గురువారం ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బిసి జనగణనను రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.ఇందుకుగాను ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు.బిసి జన గణన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడాన్ని స్వాగతిస్తామని తెలిపారు. బిసి కుల జనగణనతోనే వారి అభివృద్ధి ముడిపడి ఉందని పేర్కొన్నారు.బిసి కుల జనగణన చేయకపోవడం వలన విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బిసిలకు సరైన వాటా అందలేదని ఆవేదన వ్యక్తం



చేశారు. రాజకీయంగా బిసిలకు సముచిత స్థానం దక్కలంటే అది కేవలం బిసి జనగణనతోనే సాధ్యం అన్నారు.సుదీర్ఘ కాలంగా బిసి జనగణన చేయాలని రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఒత్తిడి తెస్తున్నా అది కార్యరూపం దాల్చలేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో సానుకులంగా స్పందించి,బిసి జనగణన చేస్తామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కేంద్రంలో బిసి ప్రధాన మంత్రి వున్నారని బిసి సమగ్ర అభివృద్ధి గురించి,బిసి గణంకాలు నిగ్గుతేల్చడంపైన సానుకూలంగా స్పందించాలని కోరారు.అంతే కాకుండా బిసిలపైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.కులాల వారీగా బిసి జనాభా ఎంత శాతం వున్నారో గణాంకాలు తేలితే అప్పుడే వారి సామాజిక ఆర్థిక జీవన స్తితిగతులు అవగతమవుతుందని వెల్లడించారు.బిసి జనగణనతోనే వారి భవిష్యత్తు ముడిపడి ఉందన్నారు.

# రాష్ట్ర మాల మహానాడులో నూతన కార్యవర్గ కమిటీ నియామకం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుని ఆధ్వర్యంలో జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడు సంగటి పుల్లయ్య సమక్షంలోన ఎర్రగుంట్ల మండలం నందు రాష్ట్ర మాల మహానాడు రామాజీ వర్గం కార్యక్రమంలో మండల కమిటీ అదే విధంగా జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లను నియమించడం జరిగింది జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా మేడిగ జోష్ణ వైఫ్ ఆఫ్ ప్రవీణ్ కుమార్ మరియు ఎర్రగుంట్ల మండలం అధ్యక్షుడిగా యామవరం ప్రవీణ్ కుమార్ ను ఉపాధ్యక్షుడిగా టి. సునీల్ కుమార్ ను ప్రధాన కార్యదర్శిగా టి బాబును నియమించి వారికి తగిన సూచనలు ఈ ఆర్గనైజ్ సన్ గురించి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వివరములు తెలియజేయడమైనది ఇందులో భాగంగా రాష్ట్ర వ్యవస్థాపక ఐద్యక్షుల కి జమ్మలమడుగు నియోజకవర్గం అధ్యక్షులు సంగటి పుల్లయ్య పూలమాలవేసి శాలవాను కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది అదేవిధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి చిన్నోవన్న ని ఎర్రగుంట్ల మండల అధ్యక్షుడు యామవరం ప్రవీణ్ కుమార్ పూలమాలవేసి సత్కరించడం జరిగినది అదేవిధంగా రాష్ట్ర సెక్రటరీ తాళ్లపాక వినోద్ ని కూడా పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా కడప జిల్లా యువజన నాయకుడు ఉల్లి కిరణ్ కుమార్ ను పూలమాలవేసి సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.



# నూతనంగా ఫిల్మ్ హౌలీకు స్టూడియో ప్రారంభం

– ప్రారంభించిన మా ఊరి సినిమా నిర్మాత మంజునాథ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల ప్రాంతంలో సినిమాలపై ఆసక్తిగల యువతీ యువకుల కోసం నూతనంగా పులివెందుల నారాయణ కాలేజీ సమీపంలో ఫిలిం హౌలిక్ స్టూడియోను గురువారం మావూరి సినిమా నిర్మాత మంజునాథ్ రెడ్డి (బుల్ రెడ్డి) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీరియల్లో ఆసక్తిగల వారి కోసం ఈ ఫిలిం హౌలీకు స్టూడియోను ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో డబ్బింగ్, ఎడిటింగ్, ల కోసం కర్నూల్ ,అనంతపురం, కడప జిల్లాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు మన పులివెందులలోనే అలాంటి డబ్బింగ్ ఎడిటింగ్ చేసుకునే విధంగా ఫిలిం హౌలిక్ స్టూడియోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సినిమాలు, వెబ్ సీరియస్, ఇంస్టాగ్రామ్ ,ఫేస్బుక్, సీరియల్స్ పై ఆసక్తిగల యువతి యువకులు సినీ ప్రియల కోసం మా ఊరి సినిమా ఆధ్వర్యంలో ఫిలిం హౌలిక్ స్టూడియోను ప్రారంభించడం జరిగిందన్నారు . ఆసక్తి గలవారు ఫిలిం హౌలీకును సంప్రదించాల న్నారు. ఈ కార్యక్రమంలో మునివర్ధన్, ఇంద్ర, అవినాష్, హరి ,రామ్, శివ ,విజయ్ ,నరేంద్ర, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# భక్తుల సహకారంతో షిరిడి సాయిబాబా ఆలయంలో , అన్నదానం



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటువంటి శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీకమాసాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృత అభిషేకం సహస్రనా మార్చన అష్టోత్తర శతనామావళి మరియు ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయ ప్రాంగణంలో భక్తుల సహాయ సహకారాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భక్తులు ఎంతో నమ్మకంతో ఈ ఆలయానికి వచ్చి తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవ నిర్వాహకులు, అన్నదాన ఉదయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, శైలజ

**అన్నమయ్య బ్యూరో ,మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా "లెట్ కమ్యూనిటీస్ లీడ్" అన్న థీమ్ తో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు, అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బంగ్లా సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించబడుతుందని అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం మానవహారం, అవగాహన కార్యక్రమం ఉంటాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలందరూ పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

# ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

– క్వీన్స్‌లాండ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ దుబల్



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు "సస్టైనబుల్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ : మెటీరియల్స్ నుండి డివైజ్ పై అవగాహన కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ దీపక్ దుబల్,ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ అండ్ ఫిజిక్స్,క్వీన్స్‌లాండ్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ,ఆస్ట్రేలియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్‌లో ఉపయోగించే మెటీరియల్స్,శక్తి నిల్వ సామర్థ్యాన్ని పెంచే మరియు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించే స్థిరమైన పదార్థాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నానోకార్బన్లు,మెటల్ ఆక్సైడ్లు మొదలైన వాటితో సహా వివిధ పదార్థాలు ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్‌లో వాడుతారని ఆయన అన్నారు. ఇన్నోవేటివ్ సూపర్ కెపాసిటర్ అండ్ బ్యాటరీ టెక్నాలజీలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవలన్నారు. శక్తి నిల్వ అనేది శక్తి డిమాండ్ శక్తి ఉత్పత్తి మధ్య అసమతుల్యతను తగ్గించడానికి ఒక సమయంలో ఉత్పత్తి చేయబడిన శక్తిని తర్వాత సమయంలో ఉపయోగించడం కోసం శక్తిని నిల్వ చేసే పరికరాన్ని సాధారణంగా అక్యుమ్యులేటర్ లేదా బ్యాటరీ అంటారన్నారు. రేడియేషన్,కెమికల్, గ్రావిటేషనల్ పొటెన్షియల్, ఎలక్ట్రికల్ పొటెన్షియల్, ఎలక్ట్రికల్,ఎలివేటెడ్ టెంపరేచర్,లాటెంట్ హీట్ మరియు కైనెటిక్ వంటి అనేక రూపాల్లో శక్తి వస్తుంది. ఎనర్జీ స్టోరేజ్‌లో నిల్వ చేయడం కష్టతరమైన ఫారమ్‌ల నుండి శక్తిని మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ రంగంలో ప్రస్తుతం అనేక పరిశోధనలు జరుగుతు న్నాయని, ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

# అగస్త్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు , మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ అగస్తేశ్వర ఆలయంలో నిర్వహించిన మృత్యుంజయ హెూమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలతో ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలతోఎమ్మెల్యేని ఆశీర్వదించారు. అనంతరం ఆలయంలో జరిగిన మృత్యుంజయ హెూమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరకుటి ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగలా సాగిన అంబలం పూజ

– అయ్యప్పస్వాములకు పెద్దఎత్తున అన్నదానం – ముఖ్యఅతిథిగా హాజరైన వైకాపా నాయకులు మల్లెల పవన్ కుమార్ రెడ్డి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బసినికొండ అయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి రోడ్డు శివాలయం ఎదుట అంబలం పూజ కన్నుల పండుగగా జరిగింది. దీంతో ఈ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వైఎస్ ఆర్సిపి నాయకులు మల్లెల ఫౌండేషన్ అధ్యక్షులు మల్లెల పవన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు పెద్దఎత్తున అంబలం పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి కృపా కటాక్షానికి పాత్రులయ్యారు. భక్తిశ్రద్ధల మధ్య జరిగిన అంబలం పూజలో స్వాములు పాల్గొని పూజలు,భజనలు చేశారు. గురుస్వామి రెడ్డెప్ప నాయక్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఒక వైపు జోరుగా వర్షం కురుస్తున్నకొనసాగినస్వామివారి పూజలు, భజనలతో ఆ ప్రాంతం అయ్యప్ప స్వామి నామం మారుమ్రోగింది. ఈ సందర్భంగా మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పూజలో పాల్గొనే అవకాశం కల్పించిన బసినికొండ అయ్యప్ప స్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామి సన్నిధిలో జరిగిన పూజల్లో తాను భాగస్వామి కావడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక దైవ కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. అనంతరం జరిగిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అలాగే స్వాములతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో డిసెంబర్ ఆరో తారీఖున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చనిపోయిన దినాన్ని పురస్కరించుకొని అదే రోజు ఆ మండల అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు లక్కిలేని మల్లికార్జున రామోజీమనోజ్‌తరఫున రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఎస్సీ ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. భారత జాతి కోసం శ్రమించిన మహా విద్యావేత్త రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి. కావున ప్రతి ఒక్కరు కూడా డిసెంబర్ ఆరో తారీఖున యువతీ యువకులు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు రక్తదాన శిబిరం జరుగుతున్నది కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని చనిపోయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని గుర్తు చేసుకోవాలని ఎంతోమంది విద్యావంతులు మేధావులు ఈయన రచించిన రాజ్యాంగం పట్ల అభివృద్ధి పొందారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామోజీ మరియు యువత అధ్యక్షుడు మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# సర్వాయి రాయి సాగర్ ప్రాజెక్టును సందర్శించిన మైదుకూరు బిజెపి నాయకులు

మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ భారతీయ జనతా పార్టీ మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ సర్వాయి రాయి సాగర్ ప్రాజెక్టునుసందర్శించారు. జాతీయ కార్యదర్శి సత్యకుమార్ వస్తున్న సందర్భంగా మైదుకూరు నుండి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ భారతీయ జనతా పార్టీ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు అక్కడికి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శశి భూషణ్‌రెడ్డికర్నాటిఎల్లారెడ్డి,మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బ రాయుడు, మండలాధ్యక్షులు రామకృష్ణ చంద్రశేఖర్ రెడ్డి , రెడ్డి, అజయ్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మయ్య,మండల ప్రధాన కార్యదర్శులు చిన్న గోపాల్ రెడ్డి,రామాంజనేయులు,సుబ్బ రామిరెడ్డి , ఈశ్వరయ్య సీనియర్‌నాయకులు బిపి ప్రతాప్ రెడ్డి , రాజమోహన్ రెడ్డినాయకులు,కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ గెలిపించండి

### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి అభివృద్ధి లబ్ధిదారులకు అందుతున్నటువంటి పథకాలను చూసి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా గెలిపించాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గురువారంపులివెందుల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న సీయోను పురం సచివాలయం నందు మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్,రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ జే సీ యస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కడియాల లక్ష్మి నారాయణ , వైస్ ఛైర్మన్ హాఫీజ్ ఆధ్వర్యం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సీయోను పురం సచి వాలయం పరిధిలోని పురుషోత్తం రెడ్డి కాలనీ,కచేరీ వీధి,గాంధీ నగర్ కాలనీ ప్రాంతాలలో ప్రతి గడప కు వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతు





న్నాయా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు రసూల్, జే సి యస్ చంద్రమౌళి,ఫైర్ రామకృష్ణ,కడియాల జనార్ధన, ఖాదర్ భాష,పార్నపల్లి కిరణ్ శ్రీరాములు, రామ మోహన్,రామంజినేయులు,గోపాల్ రెడ్డి,సిద్దయ్య, డానియల్,వీర రెడ్డి,సోపాల వీరా, బ్యాటరీ ప్రసాద్, రవి,పద్మనాభుడు రాజేష్ నాయుడు,రంగ నాయ కులు,దాసరిమౌళి,సచివాలయ సిబ్బంది, వాలంటీర్ లు,పెద్ద యెత్తున గాంధీ నగర్ యువత పాల్గొన్నారు

### ఆంధ్ర ప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే ప్రోగ్రాంలో

# వాలంటీర్లకు గృహసారధులకు జగనన్న కిట్టులు పంపిణీ..





**కలసపాడు మేజర్ న్యూస్** : కలసపాడు మండలం లింగారెడ్డి పల్లి సచివాలయం వద్దవై.ఎపి.నీడ్. జగన్ కార్యక్రమానికి విచ్చేసి ప్రజలకు అంధ్రప్రదేశ్ కి జగన్ అవసరం పై వివరించి పంచాయతీ కి 25 కోట్ల దాకా లబ్బి చేకూరిందని జెడ్పిటిసి గురివి రెడ్డి అన్నారు వాలంటరీలకు గృహ సారధులకు జగనన్న కిట్టును ఎంపీపీ నిర్మల నారాయణ అందించారు. తర్వాత పార్టీ జండా ఆవిష్కరించడం జరిగింది. ఇందులో భాగంగా కలసపాడు మండల నాయకులు మండల పార్టీ కన్వీనర్ సగలి సుదర్శన్ జడ్పీటీసీ అంకన గురువు రెడ్డి ఎంపీపీ నిర్మల నారాయణ సింగల్‌విండోఅధ్యక్షులుపురుషోత్తం రెడ్డి పాల్గొ న్నారు. స్థానిక నాయకులు ఎంపీటీసీ సగలి రమేష్ సర్పంచ్ పులేయ్ గురమ్మలి నారాయణ, బాల వెంకటరెడ్డి, కొత్తపల్లి రంగారెడ్డి, నరసింహారెడ్డి, ముదిరెడ్డిపల్లి కృష్ణారెడ్డి, శేషారెడ్డి, శంకవరం భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు మరియు గృహసారదులు వాలంటరీలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై సదస్సు

### డిసెంబర్ 3,4,5 తేదీల్లో గుంటూరులోని లాం ఫారం..



**కడప మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి అగ్రిటెక్- 2023 సదస్సు ప్రదర్శనలను గుంటూరులోని లాంఫారం లోడిసెంబర్ 3,4,5తేదీల్లోనిర్వహిస్తున్నట్లు ఊటు కూరు లోని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టీ మురళీకృష్ణ తెలిపారు. ఈ రైతు సదస్సుకు కడప జిల్లా నుంచి పాల్గొనే రైతులు ఏరువాక కృషి విజ్ఞాన కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకున్నట్లయితే ఈ సదస్సుకు వెళ్లేందుకు ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామన్నారు. ఈ సదస్సులో పంటల ఉత్పత్తిసస్యరక్షణలోఆధునికవిధానాలు పర్యా వరణ హిత వ్యవసాయానికి సహజ వనరులు యాజ మాన్యం యాంత్రికరణ తదితర కార్యక్రమాలు నిర్వ హిస్తారన్నారు, అంతేకాకుండా బ్యాంకులు అందించే బీమాసేవలువాతావరణ నియంత్రత టెక్నాలజీ పాడి కోళ్ల పరిశ్రమ పశువుల పెంపకం డ్రోన్లు డీలర్లు డిస్ట్రిబ్యూటర్లుతదితర అంశాలకు సంబంధించి 125కుపైగాప్రదర్శనలుఉంటాయన్నారు, ఈ అవకా శాన్ని జిల్లా రైతులు సద్వినిగం చేసుకోవాలన్నారు



# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### ఏపీ దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్

**కడప మేజర్ న్యూస్ :** కడప పట్టణంలోని పాత కలెక్టర్ ఆఫీసులో డిసెంబర్ 1వ తేదిన ఉదయం.9.45 గంటలకు ఏపీ దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ ఆధ్వర్యంలో 13వ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ తెలిపారు. ఈ సందర్భంగా మన్నూరు అక్బర్ మాట్లాడుతూ ఏపీ దూదేకుల హక్కుల పోరాట సమితి ద్వారా గత 13 సంవత్సరాల నుండి కుల మత బేధాలు లేకుండా కడప జిల్లా ప్రజలకు ఈ శిబిరం ద్వారా రక్తం ఇస్తూ,ఇప్పిస్తూ సేవలందిస్తున్నామన్నారు. కావున జిల్లాలో ఉండే ముస్లిం దూదేకుల సోదరులు, మిత్రులు, శ్రేయోభిలాషులందరూ విచ్చేసి బ్లడ్ క్యాంపును విజయవంతం చేయవలసిందిగా కోరుతూ ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ బ్లడ్ క్యాంపుకు ముఖ్య అతిధులుగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్,పలువురు ప్రముఖులు హాజరవుతారన్నారు.

# ఈ క్రాప్ నమోదు పక్రియకు సిద్ధం

### మండల వ్యవసాయ అధికారి సరస్వతి..



**కమలాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రైతులు రబీ సీజన్ లో సాగుచేసిన పంటలను ఈక్రాప్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వల్లూరు మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి తెలిపారు. శుక్రవారం నుంచి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పంట నమోదు ప్రక్రియ మొదలవుతుందన్నారు .రబీలో సాగుచేసిన బుడ్డ శనగ, మినుము ,పెసర ,వేరుశెనగ, నువ్వుల పంటలను పంట నమోదు చేస్తామన్నారు రైతులు పంట నమోదు తర్వాత ఈ కేవైసీ కూడా నమోదు చేస్తే పంట నమోదు ప్రక్రియ పూర్తవుతుందన్నారు అందుకు సంబంధించి గురువారం చదిపిరాళ్ల గ్రామంలో రబీ ఈక్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. డిసెంబర్ మొదటి వారంలో తుఫాను ప్రభావం ఉండడం వల్ల వరి పంట కోత దశలో ఉంటే తొందరగా పంట నూర్పిల్లు చేసుకోవాలన్నారు ఈ తుఫాన్ వల్ల అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందువల్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు మమత రైతులు పాల్గొన్నారు..

# తిరుపతి పర్యటనలో చంద్రబాబుని కలిసిన బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రేణిగుంట విమానాశ్రయంలో రాజంపేట నియోజకవర్గం టిడిపి కుటుంబసభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వెళ్లి శ్రీ వారాహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అనంతరం చంద్రబాబు బస చేసే రచనా గెస్ట్ హౌస్ కు వెళ్లి రాజంపేట లో జరుగు తున్న పరిణామాలపై చర్చించారు., అలాగే అక్కడికి విచ్చేసి ముఖ్య నేతలతో కలిసి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం లోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంకా రాష్ట్రంలోని ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అనంత రాజుపేట సలాంను పరామర్శించిన వైసీపీ నాయకులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట కు చెందిన సలాం గత కొద్ది రోజులుగా బాధపడుతూ తిరుపతి లోని హేలియోస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు .ఈ విషయాన్ని తెలుసుకున్న వైసీపీ నాయకులు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి ,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ చంద్ర, పరామర్శించారు.

